సూర్య దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం । 25 । డిసెంబర్ । 2024 । పేజీలు : 20






## రాష్ట్ర సరిహద్దుల పై ప్రత్యేక నిఘా పెట్టాలి

నేరాల నియంత్రణలో జిల్లా పోలీసుల పనితీరు భేష్

మల్టీ జోన్ -2 ఐజి వి. సత్యనారాయణ



6 లో

# విభిన్న జాతులకు భారతదేశం పుట్టినిల్లు

## మంత్రి శ్రీధర్ బాబు



కాటారం,డిసెంబర్ 24, మేజర్ సూర్య న్యూస్: విభిన్న జాతులకు భారతదేశం పుట్టినిల్లు అని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీ ఎల్ ఎం గార్డెన్ లో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. క్రైస్తవ మత పెద్దల తో కలిసి ప్రత్యేక ప్రార్థనలు మిగతా 2లో..






సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 24: మానవాళికి శాంతి సందేశం అందించేందుకు భూమి పైకి దైవదూత అరుదెంచిన రోజు. బుధవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చిలు విద్యుద్దీపాల వెలుగులలో తళుకులీనాయి మిగతా 2లో..

### ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ సంబురాలు

### ప్రార్థన మందిరాలకు నూతన శోభ

### మత పెద్దల ప్రార్థనలు, స్వీట్ల పంపిణీ

# పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

ప్రారంభానికి సిద్ధంగా మొండ్యాల తొగు బ్లాక్ బెర్రీ

పర్యాటకులను ఆకర్షించేలా బ్లాక్ బెర్రీ దీవి

బ్లాక్ బెర్రీ ని ట్రయల్ రన్ చేసిన మంత్రి సీతక్క



2 లో



## రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

2 లో




# పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా



తాడ్వాయి డిసెంబర్ 24మేజర్ న్యూస్ సూర్య: తాడ్వాయి మండలములోని మొండ్యాల తొగు సమీపం లోనీ బ్లాక్ బెర్రీ దీవిని సోమవారం రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్,భద్రాచలం నియోజక వర్గం శాసన సభ్యులు తెల్లం



వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్,గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ లతో కలిసి సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇది ఆఫ్రికా అడవులు కాదు అమెరికా అసలే కాదు అమెజన్ అడవి అంతకన్నా కాదు ఇది మా ములుగు జిల్లా లోని తాడ్వాయి మండలం లోని మొండ్యాల తోగు బ్లాక్ బెర్రీ దివి అని మంత్రి సీతక్క అన్నారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా



ములుగు జిల్లా లో అనేకమైన టూరిజం ను అభివృద్ధి చేసి చూపిస్తామని ఇప్పటికే మా ములుగు జిల్లా లో లక్నవరం,రామప్ప,బొగత జలపాతం,లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం,ఆదివాసిల జాతర మేడారం లాంటి అనేక ప్రాంతాలు ఉన్నాయని ప్రకృతిని ఆస్వాదిస్తూ పర్యాటకులకు ఆహ్లాదం కలిగించే విధంగా మా ములుగు జిల్లా టూరిజం హబ్ గా ఉండటం మాకు గర్వకారణమని మేము కూడా ఇలాంటి స్పట్లను గుర్తించి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పం తో మా జిల్లా కలెక్టర్, డిఎఫ్ఓ ఇతర శాఖల అధికారులు పని చేస్తున్నారని వారిని ఈ సందర్భంగా అభినందిస్తూ ఈ జిల్లా ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే భాధ్యత మన అందరిపైనా ఉందని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో



వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## హ్యాపీ క్రిస్మస్

మొదటి పేజీ తరువాయి..

క్రైస్తవులు నేడు చర్చిల్లో స్తుతి గీతాలు ఆలపించి , ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. ఏసు క్రిస్తు నామస్మరణతో ఆనందోత్సాహాలతో గడప నున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరి యనుంది. పండుగకు అవసరమైన వస్తు సామాగ్రితో పాటు వస్త్రాలను సైతం కొనుగోలు చేశారు. మరో వైపు వేడుకల నిర్వహణ కోసం నిర్వాహకులు చర్చిలను అందంగా ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో సుందరంగా ఆలకరించారు. క్రిస్మస్ పండుగ ను పురస్కరించుకొని ఇళ్ల పై స్టార్స్ ,ఇంటి వద్ద క్రిస్మస్ ట్రీ ఏర్పాటు చేసుకున్నారు.

## విభిన్న జాతులకు భారతదేశం పుట్టినిల్లు



మొదటి పేజీ తరువాయి..

చేశారు. కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రైస్తవులకు అండగా ఉంటుందని కాటారం సబ్ డివిజన్ పరిధిలో 98 మంది పాస్టర్లకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. చర్చులు లేని గ్రామాల్లో నూతన చర్చి నిర్మాణాలకు, కాంపౌండ్ లేని ప్రార్థన మందిరాలకు కాంపౌండ్ వాల్ నిర్మించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం క్రైస్తవ సోదరులు మంత్రి శ్రీధర్ బాబు ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పాస్టర్లు, క్రైస్తవ మతస్తులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ల పట్ల కఠినముగా వ్యవహరించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ క్రైమ్, డిసెంబర్ 24 , మేజర్ న్యూస్ సూర్య: ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే రౌడీ షీటర్లపట్ల పోలీసులు కఠినముగా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరు చేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పని తీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల ట్రిపుల్ సి పిర్యాదులపై తీసుకుంటున్న చర్యలు, కోర్ట్ లో పెండింగ్ లో ఉన్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్ స్పెక్టరు



ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రత నియంత్రణ కై పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత మనందరి



బాధ్యతని, ప్రధానంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లపై నిఘా పెట్టాలని తెలిపారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్ లో అధికారులు, సిబ్బం ది మర్యాద పూర్వకంగా ప్రవర్తించా లని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలని పేర్కొన్నారు. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించా లని, ప్రజలకు పోలీసులపై ఉన్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు నీజాయితీ తో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, ఏసీపీ నందిరాం నాయక్, ఇన్స్ స్పెక్టర్ వెంటరత్నం, ఎస్.ఐలు సురేష్, రవీందర్, శ్రీకాంత్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## గీసుగొండ గుట్ట వద్ద ఆర్చి నిర్మాణ పనులు ప్రారంభం



గీసుగొండ డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంలోని చారిత్రక, మహిమాన్వితమైన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీలక్ష్మీనరసింహస్వామి గుట్ట వద్ద, దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆర్చి నిర్మాణ పనులు చేపట్టారు.ఈ సందర్భంగా గుట్టపైకి చేరుకునే మెట్ల ప్రారంభం వద్ద స్థానిక నాయకులు వీరగొని రాజ్ కుమార్ తన స్వంత ఖర్చులతో జేసిబితో శుభ్రం చేయించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి, బసవేశ్వర శివాలయ చైర్మన్ చాడ సంజీవరెడ్డి,జాతర కమిటీ మాజీ చైర్మన్ రామా కుమారస్వామి,కమిటీ సభ్యులు బండారు నరేందర్,కోట ఆనందం,కర్ణకంటి రాంమూర్తి, నర్శెట్టి మల్లికార్జున్,కోట ప్రశాంత్ పాల్గొన్నారు.

## మాస్టర్ జీ హై స్కూల్ లో ఘనంగా మెర్రీ క్రిస్మస్ వేడుకలు



గీసుగొండ డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని జాన్ పాక వద్ద నున్న మాస్టర్ జీ హైస్కూల్ లో మెర్రీ క్రిస్మస్,రెడ్ కలర్ డే వేడుకలు స్కూల్ చైర్మన్ సుందర్ రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శాంటాక్లాజ్,ఏంజెల్ వేషధారణలో చేసిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా క్రిస్మస్ విశిష్టతను,జీసస్ జీవిత విశేషాలను ప్రిన్సిపల్ సునీల్ విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి



గీసుగొండ డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరూ స్నేహభావంతో క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు అన్నారు.మంగళవారం 15వ డివిజన్ గొర్రెకుంట గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ చర్చి లో నిర్వహించిన క్రిస్టమస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం కేక్ కట్ చేసి, క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్నేహభావంతో క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకోవాలన్నారు.క్రిస్మస్ వేడుకలను తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు.

## దూప దీప నైవేద్య ఆలయాల ఆకస్మిక తనీఖీ



భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి మండలంలోని కొంపల్లి,గొర్లవీడు, వజినపల్లి,నేరేడుపల్లి, గ్రామాల్లో నిధూప దీప నైవేద్య ఆలయాలను మంగళవారం జిల్లా ఎండోమెంట్ అధికారి కవిత ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎండో మెంట్ అధికారి కవిత మాట్లాడుతూ ధూప దీప నైవేద్య అర్చకులు నిత్యం అందుబాటులో ఉంటూ ఆలయాల్లో పూజలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ధూప దీప నైవేద్య క్రమశిక్షణ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నే సాంబయ్య, జిల్లా సంఘం నాయకులు వంశీకృష్ణ,సిరసనగండ్ల లక్ష్మణాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పరకాల పురపాలక సంఘంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్ కె. సుష్మ



పరకాల, డిసెంబర్ 24, సూర్య న్యూస్, పరకాల పురపాలక సంఘంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పరకాల మున్సిపల్ కమిషనర్ కె. సుష్మ ఆధ్వ ర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో సిబ్బంది ప్రార్థనలు నిర్వహించారు. అనంతం కమిషనర్ కె. సుష్మ క్రిస్మస్ కేక్ ను కట్ చేసి ఉద్యోగులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో ఏఈ రంజిత్, జెఏఓ అర్షద్, శ్రీనివాసరావు, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



## పరామర్శ



పరకాల, డిసెంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు ,పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి లు తిమ్మాజిపేట మండలం నేరెళ్లపల్లి గ్రామంలోని మర్రి జనార్దన్ రెడ్డి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ప్రొబెల్ మోడల్ హైస్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



గణపురం డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య:మండల కేంద్రంలోని ప్రోబెల్ మోడల్ హైస్కూల్ లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా పాఠశాల యాజమాన్యం ప్రతి యేడు నిర్వహించే ఆనవైతి లో భాగంగా ఈ వేడుకలను పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేకును కట్ చేసి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ కరస్పాండెంట్ పబ్బ శివశంకర్ గౌడ్ డైరెక్టర్స్ ల్యాదల్ల యాదగిరి గౌడ్ జగన్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ ప్రాంతాల భూ బదలాయింపు చట్టం పటిష్టంగా అమలు చేయాలి

### ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 24 సూర్య మేజర్ న్యూస్ : వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్బి గెస్ట్ హౌస్ నందు వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు అధ్యక్షనలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఆదివాసీల సంక్షేమం కోసం బ్రిటిష్, నిజాం ప్రభుత్వాలు చేసిన ప్రత్యేక చట్టాల కొనసాగింపులో భాగంగా భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం అనేక సంక్షేమ చట్టాలను రూపొందించారని అన్నారు ఆ చట్టలు ఆచరణలో ఈ చట్టాలన్నీ ఘోరంగా విఫ్లమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ షెడ్యూల్ ప్రాంతాల భూ బదలాయింపు చట్టం 1959 (లాండ్ ట్రాన్స్ ఫర్ రెగ్యులేషన్) ఒకటి. ఏజెన్సీ ప్రాంతంలో 1/70, పేసా చట్టాలను సక్రమంగా అమలుపరిచేందుకు తహసిల్దార్ స్థాయి నుంచి



ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీల వరకు ఎంతో పకడ్బందీగా యంత్రాంగం ఉన్న కేసుల పరిష్కరించడంలో ఆదివాసులకు న్యాయం జరగటంలో విపరీతమైన జాప్యం జరుగుతూ చట్ట ఉద్దేశించిన ప్రయోజనాలు ఘోరంగా దెబ్బతీస్తున్నారని వాపోయారు. ఏజెన్సీ ప్రాంతంలోవే వేలాది ఎల్ టి ఆర్ తీర్పులకు న్యాయానికి నోచుకోక ప్రభుత్వ కార్యాలయాల్లో మగ్గుతున్నాయని మండిపడ్డారు. ఆదివాసి హక్కులు అమలు చేసే చిత్తశుద్ధి చట్ట స్ఫూర్తి అధికారుల్లో లోపించిందని నందున ఆదివాసీలో తమ ప్రాంతాలకు భూములకు పరాయి వారిగా మారిపోతున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు సాగులో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మడకం రమేష్, బొగ్గుల గోపి, మీడియం వెంకటేశ్వర్లు, మడకం దివ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.



## కొత్తకొండ జాతర ఏర్పాట్లు పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

భీమదేవరపల్లి, డిసెంబర్ 24 ,మేజర్ న్యూస్ సూర్య: కొత్తకొండ జాతర ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం భీమదేవరపల్లి మండలం కొత్తకొండ జాతర జనవరి 10 నుండి 18 వరకు జరుగు శ్రీ వీరభద్ర స్వామి భద్రకాళి సమేత కళ్యాణోత్సవ ఏర్పాట్లను కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండ జనవరి 10వ తేదీ నుండి 18 వరకు జరిగే కొత్తకొండ భద్రకాళి వీరభద్ర స్వామి జాతరకు ముందస్తు ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అధికారులు ఆదేశించారు. కొత్తకొండ భద్రకాళి ఆలయం ఆవరణలో కలెక్టర్ దేవాదాయ పోలీసు రెవెన్యూ ఇతర శాఖల అధికారులతో జాతర పనుల ఏర్పాట్లపై సమీక్షించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, శానిటేషన్ పార్కింగ్, విద్యుత్తు, వైద్య, బార్కేడింగ్, దర్శనం ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద డ్యూటీలు నిర్వహించే సిబ్బంది ఇంతకు ముందు విధులు నిర్వహించిన విధంగా ఆ అనుభవాలతో సమర్ధవంతంగా తమ విధులు నిర్వహించాలని తెలిపారు. విధులు నిర్వహించే సిబ్బంది హోదా, వారి మొబైల్ నెంబర్లు అందుబాటులో ఉంచాలన్నారు. విఐపి దర్శనము, కార్ పాసులను జారీ చేసేటప్పుడు ప్రోటోకాల్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెతకుండా అనుభవం కలిగిన సిబ్బంది విధులు నిర్వర్తించే విధంగా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రాథోడ్ రమేష్, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, ఆలయ ఈవో కిషన్ రావు, ఏసీపి తిరుమలరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, డిసెంబర్ 24 ,మేజర్ న్యూస్ సూర్య: వినియోగదారులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల దినోత్సవ ముఖ్య ఉద్దేశం డిజిటల్ విధానం, వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారులకు సత్వర న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. వినియోగదారులకు హక్కులు ఉన్నా





యని, వాటి గురించి అవగాహన పెంచుకోవాలని, కొనుగోలు చేసి ఉపయోగించే ప్రతి వస్తువు పట్ల జాగ్రత్త వహించాలని, వినియోగదారులు పొందే సేవల పట్ల బాగా ఆలోచించి ఎంపిక చేసుకోవాలన్నారు. నిర్ణయం తీసుకునే హక్కు ఉండాలని, ఏది మంచి.. ఏది చెడు.. అనే వ్యత్యాసం కలిగి ఉండాలన్నారు. వినియోగదారుల కోర్టులు న్యాయంతో పాటు భరోసాను కల్పిస్తాయని తెలిపారు. అంతకు ముందు వినియోగదారుల ఛైర్మన్ సాధిక్ అలీ, సభ్యులు నవీన్ శర్మ, విద్యార్థులు వినియోగదారుల హక్కులపై ప్రసంగించి, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీసీఎస్ఓ సరస్వతి, డీఏఓ రామారావు నాయక్, డీఎం సీఎస్ హాతీరామ్, ఏసీఎస్ఓ ఇర్ఫాన్ ఖాన్, ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, డీటీ సీఎస్ లు శ్రీనివాస్, దేవా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి డిసెంబర్24 మేజర్ న్యూస్ (సూర్య): క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం,ప్రేమ,కరుణ గొప్పతనాన్ని ఏసుక్రీస్తు తన బోధనలు ద్వారా విశ్వ మానవాళికి తెలియచేసారన్నారు. యేసు క్రీస్తు జన్మించిన శుభ సందర్భంగా అందరికీ శాంతి,సౌభాగ్యాలు చేకూరాలని ఆమె ఆకాంక్షించారు.క్రిస్మస్ వేడుక ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని,ఇంటింటా అనందకాంతులు వెల్లివిరియాలని,అన్ని రంగాల్లో జిల్లా మంరిత ప్రగతి సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.



# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

### ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు నమోదు చేయాలి

### అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

గణపురం రూరల్ డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు నమోదు చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ గణపురం మండలంలోనిసీతారాంపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, శ్రీ లక్ష్మీ నరసింహా రైస్ ఇండస్ట్రీని పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లింగ్ ప్రక్రియను






వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను మిల్లర్లను ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీలు పెండింగ్ ఉంచకుండా రోజువారీ ఎప్పటికపుడు పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో పారదర్శకత కోసం ట్యాబ్ ఎంట్రీలను ప్రతిరోజు పూర్తి చేయాలని ఆదేశించారు. ట్రాక్ చిట్స్ ప్రక్రియ పూర్తి చేయాలని, మిల్లర్లు ట్రాక్ చిట్స్ ప్రకారం మిల్లింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రైతుల సమస్యలు పరిష్కారానికి అలాగే దాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు నాణ్యత తదితర అంశాలపై అధికారులు సమన్వయంతో రైతులకు సత్వర పరిష్కారాలు అందించడానికి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల తో అధికారుల సమన్వయంతో వేగవంతమైన చర్యలు చేపట్టి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మిల్లింగ్ ప్రక్రియను సమర్థంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం రిజిస్టర్లు పరిశీలించి, నమోదుల్లో ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో క్షేత్రస్థాయిలో

# పక్కా సమాచారం సేకరించాలి





## ఇందిరమ్మ ఇండ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా వివరాలు నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24,మేజర్ న్యూస్ (సూర్య ): ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా వివరాలను నమోదు చేయాలన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, సంబంధిత అధికారులు మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు, ఎంపీఓలతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల సర్వే లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి సర్వే ఇంటింటి కి వెళ్లి మొబైల్ యాప్ ద్వారా నమోదు చేస్తున్న వివారాలు సంబంధిత డాక్యుమెంట్ల ను సేకరించి మొబైల్ యాప్ ద్వారా అడుగుతున్న అన్ని కాలమ్స్ కరెక్టుగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా జిల్లాలో వచ్చిన దరఖాస్తులు ప్రజాపాలన పెట్టుకోవడం జరిగిందన్నారు.ఈ సర్వేను ప్రభుత్వం సూచించిన గడువులోగా పూర్తి చేయాలని, సర్వే చేసే సర్వేయర్ లు ఎలాంటి పొరపాట్లు జరగకుండా సర్వే చేయాలని, సర్వే చేసేటప్పుడు ఇందిరమ్మ కమిటీ సభ్యుల సహాయ సహకారాలు తీసుకోవాలని, ఇందిరమ్మ కమిటి సభ్యులు తప్పకుండా ఈ సర్వేలో పాల్గొనాలని, సర్వేకు సంబంధించిన ప్రతి అవసరం ఉన్న డాక్యుమెంట్లను ఇంటి సభ్యులు చూపించి సర్వే సాఫీగా జరిగేందుకు సహకరించాలని అన్నారు. అలాగే మున్సిపాలిటీల్లో కూడా ఈ సర్వే పూర్తి చేయాలనీ ఆదేశించారు.సర్వే అనంతరం శాతం ఎంపీడీవో లు మున్సిపల్ కమిషనర్ లు సూపర్ చెక్ చేయాలని, సర్వేలో పేరు , వివరాలు, ఫొటో తదితర వివరాలు సరిగా ఉందా లేదా చెక్ చేసిన తరువాత ప్రభుత్వానికి నివేదికలు పంపించడం జరుగుతుందని, ప్రభుత్వం ఆదేశాల మేరకు అర్హులు ఎంత మంది ఉన్నారో పూర్తి వివరాలు సేకరించాల న్నారు. ఇందిరమ్మ కమిటీ పంచాయతీ సెక్రటరీలు గడువులోగా సర్వే పూర్తి చేయాలనీ అన్నారు.ఇప్పటి వరకు ఎన్ని నమోదు చేశారని అడిగి తెలుసుకొని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, తొందరపాటుగా కాకుండా జాగ్రత్తగా తప్పులు జరుగకుండా నమోదు చేయాలని, మోబైల్ యాప్ లో నమోదుచేసేటప్పుడు , ఏమైనా సమస్యలు ఉంటే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, హౌజింగ్ డి.ఈ రాజయ్య, మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ మున్సిపల్ కమిషనర్లు రవీందర్, వెంకటస్వామి, నరేష్ రెడ్డి, సూపర్డెంట్ నారాయణమూర్తి, ఈ డిస్టిక్ మేనేజర్ ప్రశాంత్, ఎంపీడీవో లు,ఎంపీవోలు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# రైతు కూలీలను కాల్చి వాత పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ఉపాధి హామీ పథకంతో సంబంధం లేకుండా ప్రతి పేద , వ్యవసాయ కూలికి భరోసా ఇవ్వాలి**

**నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**



నర్సంపేట, డిసెంబరు 24, మేజర్ న్యూస్ (సూర్య):100 రోజులు ఉపాధి హామీ పనులు పూర్తిచేసిన వ్యవసాయ కూలీలకే ఆర్థిక భరోసా కింద పన్నెండు వేల రూపాయలు ఇస్తామనడం రైతులను మోసం చేయడమే అని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. భూమిలేని వ్యవ సాయ కూలీలకు ఏట 12 వేల రూపా యల చొప్పున ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టి ఇప్పుడు ఉపాధి హామీ పథకానికి లింకు పెట్టడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వము మరొకసారి రైతులను మోసం చేసి కాల్చి వాత పెడుతుంది అని అన్నారు మాజీ ఎమ్మెల్యే పెద్ద సుదర్శన్ రెడ్డి.సంవత్సర కాలంలో వంద రోజులు పూర్తిచేసిన ఉపాధి కూలీ ఒకటి రెండు శాతం మాత్రమే గ్రామాల్లో ఉంటారు మిగతా కూలీలకు మొండి చెయేనా?ఒకటి రెండు ఎకరాల లోపు ఉన్న సన్న చిన్న కారు రైతులకు జాబు కార్డు ఉన్న వారిని అనర్హులుగా చేసే కుట్ర జరుగుతుంది అన్నారు. ఉద్యమ నాయకుడు కెసిఆర్ చెప్పిన విధంగా వ్యవసాయానికి ఉపాధి హామీని అనుసంధానం చేస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రతి వ్యవసాయ కూలికి ఆంక్షలు లేకుండా ప్రతి ఏటా 12 వేల ఆర్థిక సహాయం అందించాలి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయల ఆర్థిక సహాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం ఇప్పుడు 100 రోజులు ఉపాధి పని పూర్తి చేసిన ఉపాధి కూలికి మాత్రమే 12 వేల ఆర్థిక సహాయం అందచేస్తామని ఆంక్షలు పెట్టడం మోసపూరితంగా ప్రవర్తిస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఒక గుంట నుండి ఆ పైగా ఎంతో కొంత వ్యవసాయ భూమిని కలిగిన సన్న చిన్న కారు రైతులే ఎక్కువగా ఉంటారు తమ భూమిలో పనిచేసుకొని మిగిలిన రోజులలో ఉపాధి పనులకు పోతూ జీవనం కొనసాగిస్తారు ఇలాంటి క్రమంలో అట్టి కుటుంబం 100 రోజుల పని దినాలు ఎలా పూర్తి చేస్తారు కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలి అని అన్నారు. ఉపాధి హామీ పనులు జరిగిన గడిచిన సంవత్సర కాలంలో ఏ గ్రామం లో పరిశీలించిన రెండు శాతం కు మించి వంద రోజుల పని దినాలు పూర్తిచేసిన కూలీలు లేరు ఇలాంటి ఆంక్షలు పెట్టి కొద్దో గొప్ప వ్యవసాయ భూమి కలిగిన వ్యవసాయ కూలీలకు ఈ పథకానికి అనర్హులని చేసే కుట్ర రేవంత్ ప్రభుత్వం చేస్తుంది అన్నారు. వరి పండించిన ప్రతి రైతుకు క్వింటాకు 500 బోనస్ ఇస్తామని ఎన్నికల ముందు చెప్పి ఇప్పుడు సన్నాలు పండించిన వారికే బోనస్ అని చెప్పి రైతాంగాన్ని మోసం చేసిన విధంగానే వ్యవసాయ కూలీలను కూడా మోసం చేస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు 420 హామీలు అమలు అయ్యేవరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూ ప్రజలకు అండగా ఉంటూ ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని అడుగడుగున ఎండగడతామని అన్నారు.

# బాక్స్ డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**బల్దియా కుడా అధికారులతో కలిసి క్షేత్రస్థాయి లో పర్యటన**

వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 24 మేజర్ న్యూస్ ( సూర్య): బాక్స్ డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హన్మకొండ పరిధి లోని జంతు ప్రదర్శనశాల భద్రకాళి బండ్ ప్రాంతాలలో బల్దియా,కుడా కు చెందిన ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు.ఈ సందర్భంగా జూ పార్కులో పర్యటించిన నేపథ్యం లో వరద నివారణ ముప్పును ఎదుర్కోవడానికి అడ్వకేట్స్ కాలనీ నంది హిల్స్ కాలని తదితర ప్రాంతాల నుండి వచ్చే వరద నీరు ప్రభావాన్ని నివారించడానికి జూ పార్కులో బాక్స్ డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించి,కమిషనర్ ఏర్పాటు కు జూ పార్క్ లో అనువైన ప్రదేశాన్ని పరిశీలించారు.అనంతరం భద్రకాళి బండ్ ప్రాంతం లో పర్యటించిన కమిషనర్ భద్రకాళి చెరువులో నీటిని తొలగించిన తరుణం లో డిసిల్టింగ్ ప్రక్రియ చేపట్టడానికి గల అవకాశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.నీటి తొలగింపు పూర్తయి క్రమం లో మిగిలిపోయిన గుర్రపు డెక్క అవశేషాలను గమనించి వాటి ద్వారా ఆర్థిక లబ్ధి చేకూరే విధంగా వాటి నుండి లభించే ఫైబర్ ను సేకరించేలా శిక్షణ ఇచ్చి ఎస్ హెచ్ జీ మహిళలను ప్రోత్సహించి ఉపాధి పొందేలా చూడాలని కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఓ అజిత్ రెడ్డి,సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి,కుడా బల్దియా ఈ ఈ లు భీమ్ రావు,సంతోష్ బాబు,ఏ సి పి లు రజిత, ఏర్షాద్,ఏ ఈ మేనక, సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, స్మార్ట్ సిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు







### సీఎం కప్ క్రీడల నిర్వహణకు

# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య



హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య: ముఖ్య మంత్రి ఛాంపియన్షిప్ ట్రోఫ్రి క్రిడల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్లో జిడిబ్ల్యూఎంసి కమీషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి సీఎం కప్ క్రీడల నిర్వహణపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27 నుండి జనవరి 2 వరకు హనుమకొండలో రాష్ట్ర స్థాయి ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ ట్రోఫీ నిర్వహించడం జరుగుతుందని, అందుకోసం జిల్లాలో ఉన్న పాఠశాలలు, గ్రామ స్థాయిలో యువతి, యువకులు రిజిస్టర్ చేసుకొని మండల స్థాయి నుండి క్రీడలు నిర్వహించడం జరిగిందని ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి ఈనెల 27 నుండి జనవరి 2వరకు జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని అందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారుల కోసం వసతి, భోజనం, రవాణా తదితర సౌకర్యాలను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, క్రీడలు జరుగు ప్రదేశంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ ,రక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీస్ అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసే సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అశోక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అప్పయ్య ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ ప్రతినిధి డిసెంబరు 24 మేజన్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు జన్మ దినాన్ని పురస్కరించుకుని జరుపుకొనే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు పరమ పవిత్రమైనదని కలెక్టర్ అన్నారు. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. ప్రేమను పంచడం, మంచి మనసుతో సేవ చేయడం ఎలాగో క్రీస్తు బోధనలు తెలిపాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. జిల్లా ప్రజలు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు చల్లని దీవెనలు ఎల్లప్పుడూ మెండుగా ఉండాలన కలెక్టర్ ప్రావీణ్య ఆకాంక్షించారు.

## రాష్ట్ర సరిహద్దుల పై

# ప్రత్యేక నిఘా పెట్టాలి

### ప్రతినిత్యం అప్రమత్తంగా ఉండాలి

### నేరాల నియంత్రణలో జిల్లా పోలీసుల పనితీరు భేష్

### మల్టీ జోన్ -2 ఐజి వి. సత్యనారాయణ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 24 మేజర్ న్యూస్: రాష్ట్ర సరిహద్దులపై ప్రత్యేక నిఘా పెట్టాలని నేరాల నియంత్రణలో భూపాలపల్లి జిల్లా పోలీసుల పనితీరు భేష్ అని మల్టీజోల్ 2 ఐజి వి. సత్యనారాయణ అన్నారు. మంగళవారం వార్షిక తనిఖీలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం, ఆర్మడ్ రిజర్వుప్రధాన కార్యాలయం, డి సి ఆర్ బి డిపిఓ బాంబ్ స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ వివిధ విభాగాల పనితీరును ఐజి తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా మావోయిస్టు ప్రభావిత ప్రాంతమని, ప్రస్తుతం మావోయిస్టులు తగ్గుముఖం పట్టినప్పటికీ పలిమల మండలం కీలకమని అన్నారు. జిల్లా సరిహద్దులుగా మహారాష్ట్ర చత్తీస్గడ్ రాష్ట్రాలు ఉన్నాయని, జిల్లా పోలీసులు అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఎస్పీ కిరణ్ ఖరే ఆధ్వర్యంలో లా అండ్ ఆర్డర్ అమలు బాగుందని ఐజి పేర్కొన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు సవాల్ గా మారాయని అన్నారు. అలాగే ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూనే నేరస్తుల పట్ల కఠినంగా




వ్యవహరిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసు అధికారులు,, సిబ్బంది కృషి చేయాలని ఐజి సత్యనారాయణ సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీలు బోనాల కిషన్, వేముల శ్రీనివాస్, డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, డిపిఓ ఏవో ఫర్హాన, జిల్లా పరిధిలోని ఇన్స్పెక్టర్ లు ఎస్సలు పాల్గొన్నారు.





# విశ్వకర్మ యోజన పథకానికి అడ్డుగా నర్సంపేట బ్యాంకర్లు

### లోన్ లు ఇవ్వకుండా తిప్పుకుంటున్నారని వాపోతున్న బాధితులు

### ఎటువంటి షరతులు లేకుండా

### కులవృత్తుల వారికి లోన్‌లు మంజూరు చేయాలి

### జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్

నర్సంపేట, డిసెంబరు 24,మేజర్ న్యూస్ ( సూర్య): కుల వృత్తుల వారిని ఆర్థికంగా బలపడాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విశ్వకర్మ యోజన పథకానికి అడ్డు తగులుతున్నారు నర్సంపేట బ్యాంకర్లు.కేంద్ర ప్రభుత్వము ప్రతి ష్టాత్మకంగా రూపొందించిన విశ్వకర్మ యోజన పథకం లో భాగంగా శిక్షణ పొందిన కులవృత్తుల వారికి సాంక్షన్ అయిన డబ్బులు ఇవ్వకుండా తిప్పుకుంటున్నారని ఇప్పటికైనా వారి తీరు మార్చుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి పేద కుటుంబానికి పథకాలను అందించాలనే ఉద్దేశంతో గ్రామస్థాయిలో కేంద్ర ప్రభుత్వము పథకాలను అమలు చేస్తుంది. దానిలో భాగంగా విశ్వకర్మ యోజన పథకానికి శ్రీకారం చుట్టారు, ఈ యొక్క పథకంలో 18 కులాల చేతివృత్తులకు సంబంధించిన వారు అప్లై చేసుకునే విధంగా విశ్వకర్మ యోజన పథకాన్ని అమలు చేయడం జరిగింది. ఈ పథకంలో అప్లై చేసుకున్న కులవృత్తుల వారు గత రెండు నెలల నుంచి కులాల వారిగా జమ్మికుంట లో జరిగిన శిక్షణ తరగతులలో శిక్షణ తీసుకొని సర్టిఫికెట్ తీసుకొనిరావడం జరిగింది. శిక్షణ పొందిన వారికీ 3 లక్షల రూపాయల చొప్పున





చేయూతనందించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం , శిక్షణ పొందిన వారికి మొదటగా లక్ష రూపాయలు, రెండు నెలల మధ్య కాలంలో రెండు లక్షల రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతుంది. దానిలో భాగంగా పది రోజుల క్రితం శిక్షణ పొందిన వారందరికీ లక్ష రూపాయల సర్టిఫికెట్ అందినది. ఆ సర్టిఫికెట్ తో బ్యాంకు వారి దగ్గరికి వెళితే అనవసరమైన కొర్రీలు పెట్టి ముప్పు తిప్పలు పెడుతున్నారు. ఎంతో కష్టపడి వారం రోజులు శిక్షణ పొందిన వారికి డబ్బులు ఇవ్వడానికి బ్యాంకు మేనేజర్లు వెనకాడుతున్నారు. పేదవారు పేదవారుగానే ఉండాలనే ఉద్దేశం కావచ్చు బ్యాంకు మేనేజర్ల డబ్బులు జాప్యం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను నీరుగార్చే విధంగా బ్యాంకర్స్ వ్యవహార శైలి ఉంది. ఇదేవిధంగా వ్యవహరిస్తే బ్యాంకుల తీరుపై లీడ్ బ్యాంకు వారికి ఫిర్యాదు చేయడం జరుగుతుంది. వారికి కేటాయించిన డబ్బులు ఎలాంటి కొటేషన్లు లేకుండా ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేయడం జరుగుతుంది అన్నారు.

# ఆన్‌లైన్‌ల్లో వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం

### జాతీయ వినియోదారుల సదస్సులో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి వెల్లడి

### హాజరైన కన్జ్యూమర్స్ ప్రతినిధులు




వరంగల్ కలెక్టరేట్, డిసెంబర్ 24: పెరుగుతున్న అవసరాలు అందుబాటులోకి వచ్చిన ఆధునిక టెక్నాలజీ ద్వారా ఆన్లైన్లోనే వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని వరంగల్ అడిషనల్ కలెక్టర్ శ్రీమతి సంధ్యా రాణి అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం వరంగల్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన వినియోగదారుల సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డీఎస్ఓ కిష్టయ్య ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో సివిల్ సప్లైస్ డిఎం సంధ్యారాణి, డిసిఐసి అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ , కన్జ్యూమర్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, డీఈవో మామిడి జ్ఞానేశ్వర్, క్యాట్కో ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ , సిటీ కన్జ్యూమర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు దామోదర్ లు ప్రసంగించి పలు అంశాలను ప్రస్తావించారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తుందని అడిషనల్ కలెక్టర్ అన్నారు. డిజిటల్ విధానము మరియు వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారుల న్యాయపాలన అనే అంశంపై అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ వివిధ స్థాయిలలో నష్టపోయిన, మోసపోయిన వినియోగదారులు సంబంధిత ఆధారాలతో డిజిటల్ విధానంలో ఫిర్యాదులు చేయవచ్చన్నారు ఫిర్యాదులపై వర్చువల్ విధానంలో విచారణ జరిపి సత్వర న్యాయ పరిష్కారం పొందవచ్చు అన్నారు. వినియోదారుల రక్షణ చట్టంలో అనేక మార్పులు జరిగాయని, అయినప్పటికీ అవగాహన లేకపోవడంతో వినియోగదారులు నష్టపోతూనే ఉన్నారన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వినియోగదారులు ఎదుర్కొంటున్న వేరువేరు సమస్యలను కన్జ్యూమర్స్ ఫోరం ప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చారని, వీటిపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. మహిళా పొదుపు సంఘాలకు పాఠశాలలు కళాశాల స్థాయిలో విద్యార్థులకు కన్జ్యూమర్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని వచ్చిన విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించారు. పెట్రోల్ బంకులు ,మెడికల్ స్టోర్స్ తదితర సమస్యలపై సంబంధిత యంత్రాంగానికి తగు సూచనలు ఇచ్చి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో వినియోగ విద్య పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొన్ని ప్రాంతాల్లో సదస్సులు పోటీలు నిర్వహించామన్నారు. డీఎస్ఓ కిష్టయ్య మాట్లాడుతూ సివిల్ సప్లైస్ విభాగంలో కన్జ్యూమర్స్ సమస్యల పరిష్కారానికి వివిధ స్థాయిల అధికారులతో సమావేశం నిర్వహించి పరిష్కరిస్తామన్నారు. జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం డిసిఐసి అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, కన్జ్యూమర్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తూనికలు కొలతల శాఖ , ఆహార కల్తీ నిరోధక శాఖ, కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని, జిల్లాలో ఇవి భాగాలకు సంబంధించి వినియోగదారులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్న వాటిని సత్కారం పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో వినియోగదారుల సంఘాల ప్రతినిధులు నాగేల్లి సారంగం, బెజ్జంకి ప్రభాకర్,ఏం.సంపత్, లక్ష్మయ్య, వెంకన్న, విద్యుత్,రెవెన్యూ, సివిల్ సప్లై డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.







# ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి మార్గదర్శం

### నియోజకవర్గంలోని క్రిస్టియన్లకు ఎలాంటి సమస్యలున్న ప్రభుత్వ పరంగా ఆదుకుంటా

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల, డిసెంబర్ 24, సూర్య న్యూస్: భారతదేశంలో అన్ని మతాలు, కులాలు సమానమని ఏసుక్రిస్తు బోధనలు సర్వ మానవాళికి మార్గదర్శ మని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఆర్ ఆర్ గార్డెన్ లో నిర్వహించిన క్రిస్మస్ పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ముందస్తుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు





తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కులాలు , మతాలు వేరేనప్పటికి మనమందరం ఒకటే అనే భావనతో కలిసి జీవిస్తున్నామన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో భారత దేశంలో అందరికి సమాన హక్కులు ఉన్నా యన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని క్రిస్టియన్లులకు ఎలాంటి సమస్యలున్న ప్రభుత్వ పరంగా ఆదుకుంటామ న్నారు. క్రిస్టియన్లు, క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. కార్యక్ర మంలో పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రి కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం

పరకాల, డిసెంబర్ 24, సూర్య న్యూస్: పరకాల ప్రభుత్వ డిగ్రి కళాశాలలో కామర్స్ డిపార్ట్ మెంట్ కన్సుమర్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడకలు ఘనంగా నిర్వహించారు. డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బేతి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలోఆయన మాట్లాడుతూ వినియోగదారులు అన్ని వేళల జాగ్రత్తగా ఉండాలని, ప్రపంచీకరణ నేపథ్యంలో వచ్చిన నూతన కనుగో లు పద్దతులలో అవగాహన పెంచుకున్న తరువాత మాత్రమే ఈ కామర్స్ వేదికలను ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ గూ డూరి పావని, డాక్టర్ బైరెడ్డి విజయపాల్ రెడ్డి, డాక్టర్ గుండెల్లి రామకృష్ణ, డాక్టర్ ఆడెపు రమేష్, డాక్టర్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులు

## త్వరగా పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎల్కతుర్తి జంక్షన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాక్కడే తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు లేకుండా త్వరగా పూర్తి చేయాలని, లైటింగ్,జంక్షన్ నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కు డా సిపిఓ అజిత్ రెడ్డి,ఈఈ భీం రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆనందోత్సవాల మధ్య క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని

### జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 24 మేజర్ న్యూస్: జిల్లా ప్రజలు ఆనంద ఉత్స వాల మధ్య క్రిస్మస్ వేడుకలు జరుపుకో వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం కలెక్టర్ మాట్లాడుతూ ఏసు క్రీస్తు జన్మ దినాన్ని పురస్కరించుకుని జరుపుకొనే క్రిస్మస్ పం డుగ క్రైస్తవులకు పరమ పవిత్రమైనదని అన్నారు. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. ప్రేమను పంచడం, మంచి మనసుతో సేవ చేయడం ఎలాగో క్రీస్తు బోధనలు తెలిపాయని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు పండుగను ఘనంగా జరుపుకోవాలని, జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు చల్లని దీవెనలు ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# టీఎన్జీఓస్ యూనియన్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలు




### క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ పి. ప్రావిణ్య

హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కలెక్ట రేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఐఏఎస్ క్రిస్మస్ కేక్ కట్ చేసి జిల్లా ప్రజ లకు ఉద్యోగులకు, అధికారులకు వారి కుటుంబ సభ్యులకు అందరికీ పేరు పేరునా ముందస్తు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ లో పండుగలన్నీ ఉద్యోగులు అం దరూ కుటుంబ సభ్యులుగా ఘనంగా జరుపుకుంటున్నామని ఈ సందర్భంగా టీ ఎన్ జీ ఓస్ యూనియన్ నేతలకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నేతృత్వంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకోవడం ఉద్యోగులందరికీ ముందే క్రిస్మస్ వచ్చినట్టుగా ఉంది అని పేర్కొన్నారు.ప్రపంచమంతా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని పేర్కొన్నారు.జిల్లా ఉద్యోగుల పక్షాన కలెక్టర్ కి,జిల్లా అధికారులం దరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కార్యక్రమానికి హాజరైన వారందరికీ క్రిస్మస్ కేక్, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకరెడ్డి,డి అర్ ఓ గణేష్, డిఅర్డిఎ పిడి మేన శ్రీనివాస్, డి ఎమ్ హెచ్ ఓ అప్పయ్య, ట్రెజరీ అధికారులు ఎ టి ఓ శ్రీనివాస్ రెడ్డి,అన్వర్,జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు




పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్ కేంద్ర సంఘ నేతలు శ్యాంసుందర్,కత్తి రమేష్,రాము నాయక్, మొయిస్, లక్ష్మీప్రసాద్, జిల్లా నేతలు రాజేష్ ఖన్నా,భగవన్ రెడ్డి, భరత్,గౌతమ్, పావని,నవీన్, భరత్, అశోక్, వెంకన్న,అనూప్, ,ప్రణయ్,పృథ్వీ ,అశోక్ ,కృష్ణ, పైడి రాజు ,భాస్కర్, రమేష్, మహమూద్,గోవర్ధన్,రజిత,రఫీ,మాధవి,సింధు రాణీ, ప్రణీత్, కల్యాణి, సరస్వతి,రావళిక,గోపి కృష్ణ, వెంకట్రం,విజయ లక్ష్మి, సురేందర్,ఎర్ర ప్రగడ , వెంకట స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, డిసెంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రథమంగా జిల్లా ప్రజలందరికీ క్రిస్మస్ అలాగే ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పేదవారికి, అవసరంలో ఉన్న వారి జీవితంలో






శాంటా క్లాస్ లాగా వెలుగులు నింపాలన్నారు. అందరూ అంకిత భావంతో పని చేస్తున్నారని, ఇలాగే ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేస్తూ తమ జీవితాల్లో శాంటా క్లాస్ ల వెలుగొందుతూ ముందుకు వెళ్లాలన్నారు. క్రిస్మస్ అంటేనే స్టార్స్ అని, అందరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. జీవితంలో ఆరోగ్యం బాగుంటేనే స్టార్స్ లాగా ప్రకాశిస్తారని పేర్కొన్నారు. అంతకు ముందు పలువురు క్రీస్తును స్తుతిస్తూ పాటలు పాడారు. వారందరితో కలిసి జిల్లా కలెక్టర్ కేకును కట్ చేసి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారి రవీందర్, ఎస్సీ సంక్షేమ అధికారి విక్రమ్, ఇతర జిల్లా అధికారులు, పాస్టర్ ఫ్రాన్సిస్, సిస్టర్స్ ఇన్నమ్మ, మేరీ, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా ను మంత్రి పదవి నుండి తొలగించాలి



### బిజేపి సభ్యత్వాన్ని రద్దు చేయాలి
### ఏ వై ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య

టేకుమట్ల డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య : అణగారిన వర్గాల అభ్యున్నతికి కోసం కృషి చేసిన భారత రాజ్యాంగ రచయిత, ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ని పార్లమెంట్ లో అవహేళన చేస్తు మాట్లాడిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ను మంత్రి పదవిని తొలగించి భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం రోజున జయశంకర్ జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అరకొండ రాజయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య,ఎం ఆర్ పి ఎస్ టీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నే యుగేందర్ లుమాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం హోంశాఖ మంత్రి పదవి లో ఉండి సిగ్గు లేకుండా ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ ను అవహేళన చేస్తూ మాట్లాడడం సిగ్గు చేటన్నారు. అంబేద్కర్ ని అంబేద్కర్ అంబేద్కర్ అని ఎన్ని సార్లు స్మరించుకుంటారు ఆ పేరు కు బదులు ఏదో ఒక హిందూ దేవుళ్ళ ను స్మరిస్తే మీకు 7 జన్మల స్వర్గ ప్రాప్తి కలుతుందని హేళనగా మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక మేధాశక్తి , యావత్ భారత దేశప్రజలకు దేవుడు అని చెప్పారు భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవహేళన చేసి మాట్లాడిన అమిత్ షా ఖబడ్దార్ మాటలను వెనక్కి తీసుకో అంబేద్కర్ భారత దేశంలో ఆ మహానీయుని రాజ్యాంగం ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలనను నాటి నుంచి నేటి వరకు కొనసాగిస్తున్నాయి. ఆయన ఆలోచనలు ఆశయాలను సిద్ధాంతాలను కొనసాగిస్తున్నామన్నారు. దేశ ప్రజలందరికి రిజర్వేషన్లు కల్పించి ఓటు అనే ఆయుధాన్ని చేతికిచ్చిన దేవుడు అంబేద్కర్ అని తెలిపారు. ప్రపంచ మేధావిని అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించి , భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేసే వరకు దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు కోండ్ర సారయ్య మచ్చ సరోత్తం శాస్త్రాల కిషన్ తదితరులు పాల్గొన్నారు.




## ఎంజీఎం హైస్కూల్ లో ఘనంగా క్రిస్మస్ సంబురాలు

గణపురం రూరల్ డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ఎంజీఎం హైస్కూల్ లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సి.ఎస్.ఐ హోలీ మాన్యువల్ చర్చ్ విశ్వాసకులు, యేసు క్రీస్తు ఆరాధకులు విద్యార్థిని, విద్యార్థుల చేత పాటలు, నృత్యాలు చేయించి ప్రీ ప్రైమరీ చిన్నారులు శాంతా క్లాజ్ , మేరీ మాత వేషధారణలతో వివిధ ప్రదర్శనలు నిర్వహించి, కోలాహలం చేస్తూ ఆద్యంతం అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ కుల, మత ,ప్రాంత ,జాతీయతకు క్రీస్తు జన్మదినం ఒక ప్రతీక అని ప్రపంచ దేశాలు ఆనందోత్సవాల మధ్య జరుపుకునే పండుగ క్రిస్మస్ అని తెలియజేశారు. అనంతరం నిర్వాహకులు డైరెక్టర్లతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు ,చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్, యేసు ప్రభు విశ్వాసకులు కావ్య,శ్రీవిద్య ,ఝాన్సీ,సామ్ స్పర్జియన్ తో పాటు మిగతా ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## శివునిపల్లి జీపీలో క్రిస్మస్ వేడుకలు



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 24,మేజర్ న్యూస్(సూర్య):క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఆకారపు పాపయ్య, ఎస్త్రు వినయ్ కుమార్,పంచాయతి కార్యదర్శి తిరునగరి శ్రీకాంత్ గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలు ప్రేమ పూర్వక వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు.అనంతరం గ్రామపంచా యతి సిబ్బంది జిల్లా అధ్యక్షుడు గుర్రం లాజర్,కారొబార్ యాకుబ్ ను శాలువాతో సన్మానించారు.

# కళాకారుడు నిమ్మల రాజుకు ఘన సన్మానం



రేగొండ(కొత్తపల్లిగోరి),డిసెంబర్ 24,మేజర్ న్యూస్ (సూర్య): ఉమ్మడి రేగొండ మండలానికి చెందిన తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిమ్మల రాజుకు ఘన సన్మానం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, యువకళావాహిని, సారిపల్లి కొండలరావు సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో గోరికొత్తపలి

వాసి,తెరాజాకసం జిల్లా అధ్యక్షులు అయిన నిమ్మల రాజును హైదరబాద్ లోని రవీంద్రభారతిలో సోమవారం సాయంత్రం నగదు పురస్కారంతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నిమ్మల రాజు మాట్లాడుతూ.. ఈ అరుదైన సత్కారంతో సన్మానించిన సభాధ్యక్షులు, సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు,తెరజాకసం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డా.కె.వి. రమణాచారి, గౌరవ అతిథులు, సంగీత నాటక అకాడమీ చైర్మన్ డాక్టర్ అలేఖ్య పుంజాల, సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ వెన్నెల, దైవజ్ఞ శర్మ లకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సత్కారం పొందిన సంతోషంలో భాగంగా మరింత ఉత్సాహంతో జానపద కళాకారులకు ఎళ్ల వేళలా అందుబాటులో ఉంటానన్నారు. అలాగే ఈ సంఘం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కళాకారులను ముందుకు నడిపిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు వంగా శ్రీనివాస్ గౌడ్,ప్రధానకార్యదర్శి సుంచు లింగయ్య ,యువకళావాహిని లంక లక్ష్మీనారాయణ, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు విజయశ్రీ, ప్రధాన కార్యదర్శి కవిత లకు ఎళ్లవేళలా రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల అధ్యక్షులు,కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## స్టూడెంట్ ఫెడరేషన్ కమిటీల నియామకం



చిట్యాల, డిసెంబర్ 24, మేజర్ న్యూస్: మండలం కేద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు అంబాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జూనియర్ కాలేజీలో కమిటీలను ఎం పిక చేశారు. అనంతరం అంబాల అనిల్ మాట్లాడుతూ చిట్యాల మండల కేంద్రంలో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించే విధంగా ఉద్యమించా లని ఎన్నికైన కమిటీ నాయకులు ఉద్యమంలో ముందుకు నడవాలని సూచించారు. మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ అధ్యక్షునిగా ఆరేపల్లి వెంకటేష్, ఉపాధ్యక్షునిగా రాకేష్, ప్రధాన కార్యదర్శిగా చెవుల విష్ణు, కార్యదర్శు లుగా గుంటి మన్ని, సరిగోమ్ముల రమ్య , సరిగోమ్ముల శ్యామల, కార్యవర్గ సభ్యులుగా మేకల నందిని, ఆకుల పూజ, అవాంఛ ప్రణీత, బుర్ర శ్రీరామ్, వేముల సందీప్, సన్నీ, దానబోయిన శ్రీజ లను నియమించారు. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## అప్పులుగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో

## ఎమ్మెల్యే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి, డిసెంబర్ 24 (మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడా ల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రైతు వేదిక ఆవరణంలో కల్యాణ లక్ష్మీ,షాధిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 45 మంది లబ్ధిదారులకు మంజూరు అయిన 45,05220 రూ విలువ గల కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అప్పులుగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా అన్ని రంగాలలో ముందు ఉంచేందుకు అనేక కృషి చేస్తున్నారన్నారు ఇచ్చిన మాట



ప్రకారం హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సమచిత న్యాయం కల్పించేందుకు ఆర్థిక భద్రత పెంచడమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు పేదల కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కష్ట పడి పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 39 మంది బాధితులకు మంజూరైన 1290500 రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు.అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం సబ్సిడీ పై అందిస్తున్న వరి విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీడీవో జి కిషన్,మండల వ్యవసాయ అధికారి వీరభద్రం,ఆర్ఐ చంద్రమోహన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్,పెండ్లి మహేందర్ రెడ్డి,మాచర్ల ప్రభాకర్,రెంటాల గోవర్ధన్ రెడ్డి,ముద్రబోయిన వెంకటేశ్వర్లు, మంద యాకుబ్ రెడ్డి,కుందూరు జయపాల్ రెడ్డి, ఎండి కాజా మియా సమ్మయ్య,గుగులోత్ శ్రీనివాస్ నాయక్, ఉల్లెంగుల యాదగిరి, గబ్బెట బాబు, ఉల్లెంగుల నర్సయ్య,గారే బిక్షపతి, మల్యాల నరసింహమూర్తి, ఎండి గౌస్ ఖాన్, సోమ్లా నాయక్, గజవెల్లి శేఖర్,పిరని ప్రవీణ్,ఉబ్బని నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# వినియోగదారులు వస్తువు కొనుగోలుకు రసీదు తీసుకోవాలి

## అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 24 మేజర్ న్యూస్: వినియోగదారులు తాము కొనుగోలు చేసే ప్రతి వస్తువు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినియోగ దారుల అవగాహన సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రభుత్వం డిజిటల్ విధానం, వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారుల న్యాయం అనే థీమ్ ను ప్రకటించినట్లు తెలిపారు. వినియోగదారులు దైనందిన జీవితంలో కోనుగోలు చే సేవస్తువులకు బాద్యతగా బిల్లులు తీసుకుని భద్రపరచుకోవాలని తెలిపారు. కొనుగోలు చేసిన వస్తువు పాడైతే నిర్ణీత సమయంలో వినియోగదారుల హక్కుల ఫోరంలో ఫిర్యాదు చేసి జరిగిన





నష్టానికి తగిన పరిహారం పొందడానికి అవకాశం ఉందని అన్నారు. మెడికల్ షాపుల్లో మందులు కొనుగోలు దగ్గర నుండి నిత్యావసర వస్తువులు, బట్టలు, ఆన్ లైన్ లో కొనుగోలు చేసిన వస్తువులల్లో వినియోగదారుడు మోసపోయినట్లు కానీ నాణ్యత లేనపుడు కానీ వినియోగదారులు బిల్లుతో పిర్యాదు చేయడానికి అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల తప్పనిసరి బిల్లులను భద్రపరచుకోవాలని సూచించారు. వస్తువు తూకపు సమయంలో వినియోగదారులు నిశితంగా పరిశీలించాలని తెలిపారు. తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతల పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని చెప్పారు.జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రజలకు వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం వినియగదారుల హక్కులు, భాధ్యతలు, న్యాయ సహాయం, చట్టాలు తదితర అంశాలతో కూడిన కరపత్రాన్ని అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, డిసిఐసి ఇంచార్జి అధికారి మల్లయ్య,డిఆర్డీఓ నరేష్, కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్, రైస్ మిల్లర్స్, గ్యాస్, చౌక ధరల దుకణాల సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ వీరభద్ర స్వామి జాతర సమీక్ష సమావేశం



## హాజరైన కలెక్టర్ ప్రావిణ్య

భీమదేవరపల్లి డిసెంబర్ 24 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు ప్రతి సంవత్సరం నిర్వహించే జాతర ఏర్పాట్లను కలెక్టర్ ప్రావీణ్య ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో చేయవలసిన కార్యక్రమాల గూర్చి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆర్డీవో రమేష్ రాథోడ్ మరియు జిల్లా అధికారులు ఏసీపీ తిరుమల్ కార్యక్రమంలో పాల్గొని వారి శాఖల నుండి జాతరలో చేయవలసిన ఏర్పాట్లను వివరించారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ కాంతులతో జాతర ఏర్పాట్లను చూస్తూ 24 గంటలు విద్యుత్ అధికారులను అప్రమత్తం చేసి జాతరలో ఎటువంటి ఆటంకం కలగకుండా చూస్తామని ఆర్టీసీకి సంబంధించి రీజినల్ మేనేజర్ విజయ భాను మాట్లాడుతూ గత సంవత్సరం 160 ట్రిప్పులు నడిపించామని ఈ సంవత్సరం కూడా 250 ట్రిప్పులను వరకు బస్సులను కొత్త కొండకు స్పెషల్గా నడిపిస్తామని అదేవిధంగా మహాలక్ష్మి స్కీం జాతరకు కూడా వర్తిస్తుందని మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించబడుతుందని పేర్కొన్నారు.ఆర్ అండ్ బి కి సంబంధించి కొత్తకొండ వరకు ముల్కనూర్ నుంచి రోడ్డును మరమ్మతు చేస్తామని రోడ్లపై ఉన్న చెట్లను తొలగించి పూర్తిస్థాయిలో సంసిద్ధం చేస్తామని పేర్కొన్నారు.డిపిఓ లక్ష్మీ రమాకాంత్ డిఎంహెచ్వో అప్పయ్య ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు వారి శాఖలకు సంబంధించి ఏర్పాట్ల గురించి కలెక్టర్కు తెలిపారు డిఎంహెచ్వో మాట్లాడుతూ సిబ్బందిని మరియు డాక్టర్లను అందుబాటులో ఉంచి ప్రజలకు బీపీ మరియు ఈసీజీ వంటి పరికరాలను ఏర్పాటు చేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూస్తామని పేర్కొన్నారు.పశు వైద్య అధికారిని మాలతి మాట్లాడుతూ కోడెలకు ఎటువంటి వైద్యం అవసరమైన అందుబాటులో ఉండి వాటిని సంరక్షిస్తామని పేర్కొన్నారు.ఎక్సైజ్ శాఖ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ గుడి ఆవరణలో భక్తి భావం కలిగే విధంగా చూస్తామని ఎక్సైజ్ అధికారులతో జాతరలో తనిఖీలు చేస్తూ మద్యాన్ని గుడి ఆవరణలోకి రాకుండా చూస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు ఎంపీడీవో వీరేశం ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్ సీఐ పులి రమేష్ డి పి ఆర్ ఓ భాను ప్రసాద్ ఆర్టీసీ డిఎం మోహన్ రావు హనుమకొండ ఆర్ఎం విజయ భాను ఆర్ అండ్ బి ఈ ఈసురేష్ బాబు డి ఎం హెచ్ ఓ అప్పయ్య డి డబ్ల్యూ ఓ డి సి డి ఎస్ సి జయంతి ఆలయ ఈవో గ్రామపంచాయతీ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని జాతర సమీక్షపై ఏర్పాట్లను గూర్చి పేర్కొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్

తాడ్వాయి డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ద్యేయం మని ములుగు జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ అన్నారు. మంగళవారం మండలంలోని రైతు వేదిక ఆవరణంలో కల్యాణ లక్ష్మీ,షాధిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అప్పులుగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్ధికంగా అన్ని రంగాలలో ముందు ఉంచేం దుకు అనేక కృషి చేస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సమూచిత న్యాయం కల్పించేందుకు ఆర్ధిక భద్రత పెంచ డమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు పేదల కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్, మేడారం జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ లచ్చు పటేల్, మాజీ సర్పంచ్ ఇరుప సునీల్ దొర,శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# దుబ్బలపాడు మోడల్ స్కూల్ వసతి గృహాన్ని ప్రారంభించాలి

### మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ఎస్ఎఫ్ఐ నాయకుల వినతి

కాటారం, డిసెంబర్ 24, మేజర్ సూర్య న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహ ముత్తారం మండలం దుబ్బలపాడు మోడల్ స్కూల్ బాలికల వసతి గృహ పనులు ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఐటీ మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు కి వినతి పత్రం అందజేశారు . మంత్రి వెంటనే స్పందించి అడిషనల్ కలెక్టర్ వసతి గృహ పనులను పర్యవేక్షించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్ ,ముత్తారం మండల అధ్యక్షుడు శ్రావణ్, కాటారం డివిజన్ కమిటీ సభ్యుడు తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థ ఎన్నికలకు తెలుగు దేశం పార్టీ

# కార్యకర్తలు సిద్దంగా ఉండాలి

### తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పోగాకు జై జయరాం

పరకాల, డిసెంబర్ 24, సూర్య న్యూస్, స్థానిక సంస్థ ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు సిద్దంగా ఉండాలని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పోగాకు జై జయరామ్ అన్నారు. మంగళవారం పరకాలలో టిడిపి మాజీ జిల్లా అధికార ప్రతినిధి దుబాసి సహదేవ్ అధ్యక్షతన నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పోగాకు జై జయరాం హాజరైన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదుకు అపూర్వ స్పందన ఉందని తెలిపారు. తెలుగుదేశం ప్రభత్వం లో చేపట్టి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుక రావాలని ప్రజలు ఆలోచిస్తున్నారని తెలిపారు. అనంతరం దుబాసి సహదేవ్ మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా పేరియర్ రామస్వామి వర్ధంతి వేడుకలు



చిట్యాల, డిసెంబర్ 24 మేజర్ న్యూస్: సమానత్వం కోసం ఎనలేని కృషి చేసిన ద్రావిడ ఉద్యమ నాయకుడు పెరియార్ రామస్వామి వర్ధంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహా నీయుని చిత్ర పటానికి అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు పుల్ల మల్లయ్య పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పుల్ల మల్లయ్య మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం పోరాడారని, ఆదివాసీ హక్కులు కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు. అన్ని కులాల వారికి సమాన హక్కుల కోసం, సాంఘిక సమానత్వపు దిశగా ఉద్యమాలు నడిపిన ఆయన సేవలు మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నే యుగేందర్, ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్, వంశీకృష్ణ, అంకూస్, మార్కేండయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొన్న

### మంత్రి శ్రీధర్ బాబు



మహాదేవపూర్ డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామి వారి కృప ,చల్లని చూపు ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి భక్తి గీతాలు ఆలపించారు . ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, అయ్యప్ప స్వామి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధారం సమీపంలో రెండు బైకులు డి ఒకరికి తీవ్ర గాయాలు



గణపురం, డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని బుద్ధారం గ్రామంలో మంగళ వారం ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొన్న ప్రమాదంలో బుద్ధారం గ్రామానికి చెందిన నల్లబెల్లి సంపత్ రావు కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ములుగు నుండి గణపురం వైపు వెళుతున్న బైక్ అతివేగంతో వచ్చి ఎదురుగా ఉన్న బైక్ ను గుద్దడంతో సంపత్ రావు కు తీవ్ర గాయాల య్యాయి. వెంటనే గ్రామస్థులు 108 కు సమాచారం ఇవ్వగా పైలట్ యం. డి రషీద్ పాషా ములుగు సివిల్ ఆస్పత్రికి తరలించారు.



# పరకాల న్యూ క్రేమ్ బ్రిడ్జి స్కూల్ లో

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



### ఆటపాటలతో అలరించిన చిన్నారులు

### కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు

### స్కూల్ డైరెక్టర్ నల్ల సురేందర్ రెడ్డి ప్రిన్సిపాల్ శైలజ

పరకాల రూరల్ డిసెంబర్ 24 మేజర్ న్యూస్: పరకాల పట్టణ కేంద్రంలోని న్యూ క్రేమ్ బ్రిడ్జి స్కూల్ లో స్కూల్ డైరెక్టర్ నల్ల సురేందర్ రెడ్డి. ప్రిన్సిపాల్ శైలజ. ఆధ్వర్యంలో మేరీ క్రిస్మస్ వేడుకలు. ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థినిలకు క్రిస్మస్ అలంకరణతో అలంకరించి ఆటపాటలతో






పాటలతో నృత్యాలతో అందరినీ అలరించే విధంగా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని హ్యాపీ మేరీ క్రిస్మస్ అంటూ క్రిస్టియన్స్ సోదరి సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు చేసిన నృత్యా లు అందరిని ఆకట్టుకునే విధంగా ఉన్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

జఫర్‌గడ్, డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: రైతులు గ్రామాలలో నిర్వహించే వాసు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఉప్పుగల్ పాశువైద్యాధికారి శ్రీనాథ్ అన్నారు. మంగళవారం మండలంలోని తిడుగు గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, గాలికుంటు వ్యాది నివారణ టీకాల పశు వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ మాట్లాడుతూ లింగని ర్ధార ణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని దీనిని రైతు సోదరు లు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంనకు వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహిం చి 46పశువులు రాగా 16ఎదుకు రాని 23 దూడలకు నట్టల నివారణ మం దులు 4గెదేలకు కృత్రిమ గర్భధారణ 9గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు. గోపాలమిత్ర సూపర్వైజర్ వై .రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు చిలువెరి నగేష్,కత్తుల లచ్చయ్య , గుజ్జరి రాజు,ట్రైనింగ్ గోపాలమిత్ర దివ్య,గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు



# తాళం వేసిఉన్న ఇండ్లల్లో చోరీ



మరిపెడ,డిసెంబర్ 24,మేజర్ న్యూస్(సూర్య):గుర్తు తెలియని దొంగలు తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీకి పాల్పడిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపూరం గ్రామంలో సోమవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రాంపురం గ్రామానికి చెందిన ఈరగాని ఉపేందర్, సుదగాని బాలాజీ ఇరువురు వేర్వేరుగా వారి కుటుంబాలతో కలిసి పుణ్యక్షేత్రాల దర్శనానికి వెళ్లారు.ఇదే అదనుగా భావించిన దొంగలు వారి ఇంటికి వేసిన తాళాలు పగుల గొట్టి ఇంట్లోకి చొరబడి విలువైన వస్తువులు నగదు అపహరించారు.ఈరగాని ఉపేందర్ 25తులాల వెండి, తులంబంగారం,రూ.10వేల నగదు,సుదగాని బాలాజీ ఇంట్లో 20తులాల వెండి,అర తులం బంగారం అపహరించినట్లు సమాచారం.స్థానికులు గమనించి సమాచారమివ్వటంతో ఎస్ఐ గంద్ర సంతోష్ ఘటనా స్థలాలకు చేరుకుని ప్రాథమిక విచారణ చేశారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి రాజీనామా చేయాలి

### ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల ఐక్యవేదిక



మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 24, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ యందు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు, ఖండిస్తూ, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల ఆవిష్కరణ చేసి నిరసన వ్యక్తం చేసినారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల ఐక్యవేదిక బాధ్యులు మాట్లాడుతూ భారతదేశంలో 85 శాతం ఉన్న బహుజన సమాజం ఈ మాత్రమే స్వేచ్ఛ, ఆత్మ గౌరవంతో జీవిస్తున్నారంటే అది భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని, అలాంటి రాజ్యాంగ రూపకర్త అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా కేంద్ర హెూం శాఖ మంత్రి రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలకు తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. చట్ట సభలలో ఉంటూ చట్టాలను వ్యతిరేకించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల ఐక్యవేదిక బాధ్యులు చాగంటి ప్రభాకర్, కోమేరె ఉప్పలయ్య, మద్దెల వీరస్వామి, ధరావత్ వీరన్న, లునవత్ కృష్ణ, పాపవత్ యాదగిరి, కుమ్మరి రాజశేఖర్, శంకర్ నాయక్,విజయ్ కుమార్, ధరావత్ మోహన్ నాయక్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సర్వేలో పాల్గొన్న ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే డ్యూటీ సర్టిఫికెట్లు అందించాలి



### టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం

డోర్నకల్ డిసెంబర్ 24: మేజర్ న్యూస్ (సూర్య)కుల గణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు (ఎన్యుమరేటర్స్ సూపర్వైజర్స్ లకు) రెమ్యూనరేషన్ బడ్జెట్ విడుదలైన నేపథ్యంలో వెంటనే చెల్లించాలని సర్వే విధులు నిర్వహించిన వారికి డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరుతూ డోర్నకల్ ఎంపీడీఓ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ నాయని వెంకటస్వామి టీఎస్ యుటిఎఫ్ డోర్నకల్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రాతినిధ్యం చేయడం జరిగిందని అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండి అబ్దుల్ అజీజ్,శివప్రసాద్ వినతిపత్రం అందజేసినట్లు మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేసిన ఈ కులగణనను ఉద్యోగులు ఉపాధ్యాయులు ఎన్నో వ్యాయా ప్రయాసాలకు ఓర్చి సమయానికి పూర్తి చేయడం జరిగిందన్నారు.అందువల్ల వారి గౌరవేతనాన్ని వెంటనే విడుదల చేయాలన్నారు డ్యూటీ సర్టిఫికేట్లను అందించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ రాములు పాల్గొన్నారు.

# క్రమశిక్షనే మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది



### -జంగిలిగొండ టూ... అమెరికా

### ఉన్నత చదువులకై అమెరికా వెళ్తున్న సరస్వతీ పుత్రిక

మహబూబాబాద్జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 24,మేజర్న్యూస్(సూర్య):క్రమశిక్షనే మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు, సీనియర్ జర్నలిస్ట్ గుండెల రాజు అన్నారు. మంగళవారంనాడు ఉన్నత చదువులకై అమెరికా వెళ్తున్న జంగిలిగొండ గ్రామానికి చెందిన జక్క మానసకు శాలువతో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మనిషిని మనిషిగా నిలబెట్టేది చదువే అని అన్నారు. మన భవిష్యత్తును తీర్చిదిద్ది మన కలలను సాకారం చేసే అమూల్యమైన జ్ఞానజ్యోతి చదువే అన్నారు. ఆర్థిక స్థితిగతులను అధికమిస్తూ క్రమశిక్షణతో మానస ఉన్నత చదువులకోసం అమెరికా వెళ్లడం అనేది గొప్ప విషయమని కొనియాడారు. ఈవిషయం జంగిలిగొండ గ్రామానికే గర్వకారణమని అన్నారు.కూతురిని కష్టనష్టాలకోర్చి కూలీనాలి చేసికుంటూ చదివించిన ఇలాంటి తల్లిదండ్రులు సమాజానికి ఆదర్శప్రాయం అని అన్నారు. చదువులతల్లి సరస్వతి జీవితంలో గొప్ప విజయాలు సాధించి కన్న తల్లిదండ్రులకు, ఊరికి మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. ఒకప్పుడు ఆడపిల్లను బడికి పంపని సమాజం నుండి అమెరికా పంపే చైతన్యం రావడం శుభసూచకన్నారు. తన లక్ష్యం కోసం పయణమైన సరస్వతి గొప్ప వ్యక్తిగా విరాజిల్లుతూ యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సరస్వతి తల్లిదండ్రులు జక్క శ్రీనివాస్, భాగ్యమ్మ, వెంకట్రామ్ నర్సయ్య కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భీమారంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



హసన్పర్తి, డిసెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య). 55వ డివిజన్ భీమారం సెంటర్ లో మంగళవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిస్మస్ ఈవ్ అనగా క్రిస్మస్ ముందు రోజు క్రీస్తు జన్మదిన గుర్తు చేసే పండుగ ప్రతి ఇంట క్రిస్మస్ సంబరాలు జరుపుకోవాలని ఈ రోజు క్రీస్తు పునరుద్ధానం సందర్భంగా అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రేమ సహృదయం గల మంచి మనసుతో గడపాలని కొనియాడారు. ఆదరణ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా లార్డ్స్ వృద్ధాశ్రమం నందు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమం నిర్వహించిన చైర్మన్ కనకం కిరణ్, పుట్టా రవి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సంగాల విక్టరీబాబు గార్లు ఆదరణ ట్రస్ట్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు కిషోర్ కుమార్, ప్రవీణ్, కిరణ్ నాథన్, పాస్టర్ ఆర్.వి రత్నం, బ్రదర్ ప్రకాష్, కృపాల్ కాంగ్రెస్ నాయకులు మట్టెడు అనిల్ కుమార్, పుట్ట రాజు, పెండ్యాల వీనస్, గోల్కొండ రజినీకాంత్, కొండేటి హరీష్, లార్డ్ ఆశ్రమం యాజమాన్యులు, నాగమూరి నరేష్ పాల్గొని వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.

## తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ నీ కలిసిన నర్సంపేట టీఎస్ఎస్ టీం





నర్సంపేట,డిసెంబరు 24,మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన గద్దర్ అన్న బిడ్డ వెన్నెలక్కను మొదటిసారిగా కలిసి అభినందనలు తెలియజేసిన వరంగల్ జిల్లా నర్సంపేట టి ఎస్ ఎస్ నెల్లుట్ల సుమన్ టీమ్ . కళాకారులందరూ చైర్మన్ వెన్నెలను కలిసి పిఆర్సి, ఉద్యోగ భద్రత వెహికల్స్, మరియు సౌండ్స్ తో పాటు వారు వృత్తిలో ఎదురుకుంటున్న వివిధ సమస్యల తెలియజేశారు.దానికి చైర్మన్ సానుకూలం మాట్లాడి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తారని మాట ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లుట్ల సుమన్ తో యోచన , తాళ్ళ సునీల్, పడిదం రాజేందర్, బరిగెల రవీందర్, గాదె పాక బాబు మరియు జిల్లా కళాకారులూ పాల్గొనడం జరిగింది.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి






నర్సంపేట,డిసెంబరు 24, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని మంగళవారం నాడు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు, ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి ఆలయ అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే స్వామి వారికి కోడె కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ పూజారులు ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనం అందించి లడ్డు ప్రసాదం అందజేశారు.

# క్రైస్తవుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి



**- క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి**

**- యువత మత్తుపానియాలకు దూరంగా ఉండాలి**

**- నేడు దేశంలో మతా ల పేరుతో దారుణాలు**

**- ఆవేశం మనిషికి శత్రువు లాంటిది**

**- నియోజకవర్గం అభివృద్ధికి సమిష్టిగా ఉండాలి**

**- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్**

మరిపెడ,డిసెంబర్ 24,మేజర్ న్యూస్(సూర్య):సర్వ మతాల సారం ఒక్కటేనని, మానవులంతా సమానమేనని అందరూ కలిసిక ట్టుగా ఉండి శాంతి సమానతలను పాటించాలని, ప్రేమ,కరుణ,జాలి ఇవి మాత్రమే మానవ మనగడకు మూలాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు.క్రైస్తవుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని,నిరుపేద కిస్టియన్ మైనార్టీలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. మంగళవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని భార్గవ్ ఫంక్షన్ హాల్లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన క్రైస్తవులకు విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఆవేశం మనిషికి శత్రువు లాంటిది.. ప్రేమతో దానిని జయించాలన్నారు. ప్రధానంగా ప్రజల్లో ఏకతా భావం పెరగాలని,మతలా పేరుతో నేడు దేశంలో జరుగుతున్న దారుణాలను ఖండించారు.యువత మత్తు పానియాలకు దూరంగా ఉండాలని,విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని,బాల్యంలో ఉన్నత లక్ష్యాలని ఎంచుకుని వాటి సాధనకు ముందుకు సాగాలన్నారు.రోజు రోజుకు సమాజంలో పురుషుల సంఖ్య గణనీయంగా తగ్గుతుందన్నారు.దానికి ప్రధాన కారణం మత్తు అని, గ్రామాలు మొదలుకుని పట్టణాల వరకు మత్తు పార్టీల కల్చర్ పెరిగిందని, వీటితో కారణంగా చాలమంది కుటుంబ పెద్దలు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. మనిషి పరిపూర్ణ జీవితానికి సన్మార్గాలను ఎంచుకోవాలని,కుటుంబ బాధ్యత విస్మరించకూడదని హితవు పలికారు.డోర్నకల్ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ,మార్పు కోరుకున్నారని, దానిలో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రావాలని, డోర్నకల్ వ్యక్తులు మారాలని అందరూ కోరుకున్నారు కాబట్టే ఆ సంకల్పం దేవుడు విని ఆచరించాడన్నారు.డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధికి సమిష్టిగా అందరం డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి సాధించుకుందామని తెలిపారు.నిస్వార్ధంగా, నిష్పక్షపాతంగా సేవ చేస్తానని,కాంగ్రెస్ పార్టీ,రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతి ఒక్కరికి అందాల్సిన సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు.ప్రతి ఒక్కరూ క్రిస్మస్ పండుగను ఆనందోత్సవాల నడుమ సంతోషంగా జరుకోవాలని తెలిపారు.అనంతరం అందరికి క్రిస్మస్ పండుగ శు భాక్షాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి శ్రీనివాస్,తొర్రూరు ఆర్డీవో గణేష్,తహశీల్దార్ డి.సైదులు,ఎంపిడిఓ విజయ, ఎంపీఓ సోమ్లాల్, రెవిన్యూ ఆఐ శరత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, టౌన్ అధ్యక్షులు షేక్.తాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు,మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,మాజీ ఎంపిటిసి గంధసిరి అంబరిష, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాలం రవీందర్ రెడ్డి,జిల్లా మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, క్రైస్తవుల మతపెద్ద ఉప్పల జాషువా వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ జిల్లా మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.అప్సర్,మరిపెడ పట్టణ మైనార్టీ అధ్యక్షులు అజీజ్, మరిపెడ యూత్ అధ్యక్షులు బానోతు నరేష్ నాయక్, ఉపాధ్యక్షులు జాడతు సురేష్ నాయక్,కాంగ్రెస్ నాయకులు కారంపుడి ఉపేందర్,మాజీ సర్పంచ్ భూక్య కృష్ణ,బోర గంగయ్య,రవికాంత్,డోర్నకల్ నియోజకవర్గ ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు రామడుగు మహేందర్, ఫాస్టర్లు భాస్కర్,రామాచారీ, దావీద్,దేవ సాహాయం, టైటస్,దేవరాజు,మీఖాత్, జాన్ ప్రసాద్,వినయక్ కుమార్,పాల్ ఉపేందర్, మత్తయి,పీటర్,దావీద్, రావసాగర్,కృపానందం, అశోక్పాల్, దేవరశెట్టి నిర్మలాజ్,గంధసిరి లక్ష్మయ్య, గంధసిరి వీరభద్రం,మహమ్మద్ సాజీద్, దస్రునాయక్,సోషల్ మీడియా కన్వీనర్ రాజేష్ నాయక్,కార్యకర్తలు,మరిపెడ మండల ఫెలోషిప్,క్రైస్తవ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పరమ గురు క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు




ఇనుగుర్తి, డిసెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య):ఇనుగుర్తి మండల కేంద్రంలో పరమ గురు క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.క్రిస్మస్ పండుగ ప్రేమ విందు కార్యక్రమానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రైస్తవుల నడుమ పాస్టర్లతో కలిసి కేక్ కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ రుగ్మతలను పార దోలడానికి ఏసు ప్రభు చేసిన కృషికి గుర్తుగా ఆయనను స్మరించుకుంటూ క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటామని అన్నారు.
క్రిస్మస్ పండుగ వేడకులను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఆకుల రవి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,బైరు అశోక్,పిఎసిఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్,గంజి శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,చిన్నాల కట్టయ్య,మురళి,గుజ్జునూరి బాబురావు,పాస్టర్లు మరియు గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగారం బీరప్ప ఆలయంలో సీసీ కెమెరాలు ప్రారంభించిన సీఐ క్రాంతి కుమార్





## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేర నియంత్రణను అరికట్టవచ్చు

## ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

## కెమెరాలు ఏర్పాటు చేసుకున్న ఆలయ కమిటీని అభినందించిన సీఐ

పరకాల రూరల్ డిసెంబర్ 24 మేజర్ న్యూస్: పరకాల మండలం నాగారం గ్రామం బీరప్ప ఆలయంలో ఆలయ చైర్మన్ పోతరాజు కోటయ్య ఆధ్వర్యంలో ఆలయ ప్రసంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని మంగళవారం ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల సీఐ క్రాంతి కుమార్ పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి. హాజరై సీసీ కెమెరాలు ప్రారంభించారు. అనంతరం బీరప్ప స్వామిని సిఐ క్రాంతి కుమార్ మండల పార్టీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ రోజురోజుకు పోకిరీలు మద్యానికి బానిసై ఆలయాలలో హుండీలు పగలగొట్టి డబ్బులు దొంగిలించడం జరుగుతుందని



ఇటీవల చాలా ఆలయాలలో దొంగతనాలు జరిగాయని ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం సీసీ కెమెరాలు ఉన్నచోట నేర నియంత్రణను అరికట్టవచ్చని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న బీరప్ప ఆలయ కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ కుల సంఘం పెద్దలు కులస్తులు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి



## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

కురవి డిసెంబర్ 24,మేజర్ న్యూస్ (సూర్య): మనువాదుల దాడుల నుండి భారత రాజ్యాంగాన్ని ప్రగతి శీల పరిరక్షించుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం సి పి ఐ కురవి మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చాలంటూ అంబేద్కర్ ని అవమానించే విధంగా ప్రవర్తిస్తున్న రాజ్యాంగం పై మనువాదుల దాడిని తిప్పి కొట్టడానికి ప్రజాతంత్ర శక్తులు ఏకం కావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. అణగారిన వర్గాలకు హక్కులు కల్పించిన అంబేద్కర్ లాంటి మహానీయున్ని సాక్షాత్తు దేశ హోమ్ మినిస్టర్ అవమానించడం అంటే దేశంలోని కోట్లాదిమంది దళిత గిరిజన బలహీన వర్గాలను అవమానించినట్లేనని, గత పదిహేళ్లుగా బిజెపి వ్యూహాత్మకంగా, లౌకిక ప్రజాస్వామిక, సమాఖ్య, విధానాలను నిర్వీర్యపరచడానికి బరితెగించి ప్రయత్నాలు కొనసాగిస్తుందని, భారత రాజ్యాంగ స్థానంలో మనువాదాన్ని స్థాపించడానికి చేసే ప్రయత్నాలను ప్రగతి శీల శక్తులు ఎదుర్కోవాలని ఆయన అన్నారు. దేశంలో అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఐ 99 ఏళ్ల ఆవిర్భావ ఉత్సవాలను ఈనెల 26వ తారీఖున ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న,సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నె వెంకన్న, దొంతు రామ్మూర్తి,దూది కట్ల సారయ్య,బొల్లం ఉప్పలయ్య, కురియాల వీరన్న, తదితరులు పాల్గొన్నారు

## మండల పరిషత్ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు



పరకాల రూరల్ డిసెంబర్ 24 మేజర్ న్యూస్: పరకాల మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకుని క్రిస్టియన్స్ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఇందిరా. జూనియర్ అసిస్టెంట్ ప్రియాంక .టెక్నికల్ అసిస్టెంట్లు సుమలత .నాగరాజు. కంప్యూటర్ ఆపరేటర్స్ మొగిలి. శ్రీకాంత్ .మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మరియు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## యేసు జననం ప్రపంచానికి మార్గదర్శకం

## మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న



డోర్నకల్ డిసెంబర్ 24: మేజర్ న్యూస్ (సూర్య)యేసు జననం ప్రపంచానికే మార్గదర్శకమని పుర చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు.డోర్నకల్,సీరోల్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సెయింట్ ఆగ్నెస్ హైస్కూల్ లో మంగళవారం అధికారికంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.పలువురు దైవజనులు, నాయకులు మాట్లాడుతూ యేసు సందేశం సదా ఆచరణ నియమని అన్నారు.మానవాళి శాంతి,సమాధానం, సామరస్యత నిమిత్తం ఏసుప్రభు జన్మించారని అది సర్వలోకానికి గొప్ప శుభవార్త అని చాటి చెప్పారు.సీరోల్ ఎమ్మార్వో శారద,వైస్ చైర్మన్ కోటిలింగం, కౌన్సిలర్ పోటు జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్,డైరెక్టర్ వెంకటేశ్వర్లు,పట్టణ అధ్యక్షుడు సుమేర్ జైన్,హరికృష్ణ,మాదా శ్రీనివాస్,ఖాదర్ బాబా,రెడ్డబోయిన శంకర్,తారాచంద్,తేజవత్ వెంకన్న,బిషప్ మాల్సూర్ నాయక్,సెయింట్ ఆగ్నెస్ హై స్కూల్ కరస్పాండెంట్ ఆంటోని,హెలెన్ రాణి,దైవజనులు హనోక్,జెల్లా అబ్రహం, జీ.వి నాయక్,జి.పి కమల్,జాన్ వెస్లీ,ప్రభుదాస్,పేతురు నాయక్, శామ్యూల్,అపరంజి,ప్రభురాజు, షాలెం, త్యాగరాజు,జాన్సన్,ప్రభాకర్,విజయరాజు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి పై కేసు నమోదు

కురవి డిసెంబర్ 24,మేజర్ న్యూస్ (సూర్య):ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి పై కేసు నమోదైన ఘటన కురవి మండలం అయ్యగారిపల్లి లో చోటు చేసుకుంది. కురవి ఎస్ ఐ గండ్రాతి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం అయ్యగారిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి గుగులోత్ రాము తన విధి నిర్వహణ లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తుండగా అదే గ్రామానికి చెందిన గజ్జి అఖిల్ తన ఇంటిముందు వున్న డ్రైనేజీ పూడిక మట్టిని తీయాలని గొడవకు దిగి భౌతిక దాడి చేశాడని పోలీస్ స్టేషన్ లో కార్యదర్శి పిర్యాదు చేశారని తెలిపారు. పంచాయతి కార్యదర్శి రాము పిర్యాదు మేరకు గజ్జి అఖిల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ గండ్రాతి సతీష్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు





**కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రణవ్**

**- ఇంటింటికి సంక్షేమ ఫలాలు**

**- నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తా**

**- నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి**

**- ఐదు గ్రామాల నుండి ప్రణవ్ సమక్షంలో 300 మంది టిఆర్ఎస్ బిజెపి పార్టీ ల నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిక**

**- బైక్ ర్యాలీ తో ఘన స్వాగతం పలికిన అంబాల గ్రామవాసులు**

కమలాపూర్ డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య :కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, ఫలాలను ఇంటింటికి చేర వేసేందుకు కృషి చేస్తానని, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ లో చేరికల కార్యక్రమానికి ప్రణవ్ హాజరు కాగా గ్రామస్తులు బైక్ ర్యాలీ ద్వారా ఘన స్వాగతం పలికారు. అనంతరం వొడితల ప్రణవ్ సమక్షంలో, కాంగ్రెస్ నాయకులు చరణ్ పటేల్,మాజీ సర్పంచ్ కెత్తె రవి, మార్కెట్ డైరెక్టర్ కెత్తె విజేందర్ ఆధ్వర్యంలో మండలంలోని మాదన్నపేట, గూనిపర్తి, శ్రీరాములపల్లి, అంబాల, నేరెళ్ల గ్రామాల నుండి బిజెపి,బీఆర్ఎస్ పార్టీల నుండి సుమారు 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా తీరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతూ, ప్రజా సంక్షేమ కోసం పాటుపడుతుందన్నారు. ఏడాది కాలంలోనే ఎంతో అభివృద్ధి జరిగిందని, చేసేదే చెప్తామని, ఎన్నికల్లో ఇచ్చిన మిగతా సంక్షేమ పథకాలను కూడా అతి త్వరలోనే అందజేస్తామని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత నాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, తాటిపాముల రాములు కంభంపాటి ప్రసాద్, బొల్లం రాజిరెడ్డి, వంశీ, యుగేందర్, వాసాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు స్వశక్తితో ఎదగాలి - ఏవో గంగజమున

శాయంపేట డిసెంబర్ 24(సూర్య న్యూస్ ) : మహిళలు స్వాశక్తితో ఎదిగి కుటుంబ పోషణకై చేదోడు వాదోడుగా నిలవాలని వ్యవసాయ అధికారి గంగజమున అన్నారు మంగళవారం రోజున ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సిరిముువ్వ స్వశక్తి మహిళా సంఘం నిర్వాహణలో బయో ఇన్పుట్ సెంటర్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగాజమున పాల్గొని బయో ఇన్పుట్ సెంటర్ ను ప్రారంభించి మాట్లాడుతూ... మహిళలందరూ వ్యవసాయ రంగంలో పునరుత్పాదక వ్యవసాయ సాగు విధానంలో రసాయనిక ఎరువులు,పురుగు మందులు. తగ్గించే దిశగా ప్రయాణించాలని రాబోయే తరాలకు నాణ్యమైన భూమిని అందించే ఉద్దేశంతో ఈ ప్రజ్వల్ రైతు సంఘం నిర్వాహణలో శాయంపేట మండలంలో ప్రతి గ్రామ గ్రామాన మహిళా సంఘం ఆధ్వర్యంలో బయో ఇన్పుట్ సెంటాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ తెలిపారు దీని గాను ఆరేపల్లి గ్రామంలో ఈ బయో ఇన్పుట్ సెంటర్ ను ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం రైతులందరూ వాడుతున్నటువంటి విచక్షణ రహిత ఎరువులను, పురుగుమందులను తగ్గించే దిశగా నాణ్యమైన భూమిని అందించే ఉద్దేశంతో ఇలాంటి సంఘాల ముందుకు రావడం ఎంతో అభినందనీయమని తెలియజేస్తూ పునరుత్పాదక వ్యవసాయ పద్ధతులను ఆచరిస్తూ నేల సారాన్ని పెంచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముందుగా తమ తమ క్షేత్రాలలో ఈ సేంద్రియ కార్బనాన్ని వినియోగించి రసాయనిక ఎరువులను పురుగుమందులను తగ్గించేందుకు స్వశక్తి



ఆధ్వర్యంలో తయారు చేసినటువంటి సేంద్రియ ఎరువులను వినియోగించుకోవాలని అన్నారు, అదేవిధంగా ఈ సిరిముువ్వ స్వశక్తి మహిళ సంఘాల నిర్వహించేటువంటి బయో ఇన్పుట్ సెంటర్లో అనునిత్యం సహాయ సహకారాలు అందించిన పల్నాటి రాంబాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం శాయంపేట ప్రొడ్యూసర్ యూనిట్ మేనేజర్ గుడిమల్ల మానస చౌదరి ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ అక్కల రమేష్ కార్యక్రమంలో క్షేత్ర సిబ్బంది మరియు సిరిముువ్వ స్వశక్తి మహిళా సంఘు సభ్యులు ఎడ్డే కవిత, జ్యోతి, అరుణ, విమల, రేణుక, లక్ష్మి, అనిత. గ్రామ బి.సి.ఐ రైతులు శ్రీనివాస్ కొమురయ్య , నాగులగాని వీరన్న ఎడ్డే నాగేశ్వరరావు ఎడ్డే రాజేందర్ ఊ కంతి రాజిరెడ్డి సమ్మిరెడ్డి పాల్గొన్నారు

## విజ్ఞాన్ హై స్కూల్ లో క్రిస్మస్ పండుగ సంబరాలు



ఇనుగుర్తి, డిసెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్ లో మంగళవారం క్రిస్మస్ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు క్రిస్మస్ చెట్టును తయారు చేసి,మేరీ క్రిస్మస్ వేషధారణను అలంకరించారు.క్రిస్మస్ పండుగకు సంబంధించిన ఫోటోలను స్వయంగా గీసి సంబరాలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయుడు వెనన్నగండ్ల చంద్రమోహన్,ఉపాధ్యాయులు కుంచాల నిర్మల,కొనతం స్వప్న,ఎనమల్ల అనిత,మద్దెల నీరజ,తోట అనిత,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గడ్డివాముకు నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తి



ఇనుగుర్తి, డిసెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో మద్దికుంట్ల యాకన్న అనే రైతుకు చెందిన గడ్డివామును మంగళవారం గుర్తుతెలియని వ్యక్తి గడ్డివాముకు నిప్పంటించి పరారయ్యాడు.దీంతో మంటలు చెలరేగడంతో స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది కష్టపడి మంటలను ఆర్పారు.బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 600 గడ్డి మోపు కట్టలు మంటల్లో కాలిపోయాయని వాటి విలువ దాదాపు 40 వేలు ఉంటుందని అన్నారు.బాధిత రైతు కేసముద్రం పోలీసులకు ఫిర్యాదు చేయగా జరిగిన సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్ అన్నారు.

## ఉద్యోగ దరఖాస్తుల పైన జిఎస్టి దారుణం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు



వరంగల్ ప్రతినిధి డిసెంబర్24 మేజర్ న్యూస్ (సూర్య)కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ దరఖాస్తుల పైన జిఎస్టి విధించడం దారుణమని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం వరంగల్ నగరంలోని శివనగర్ లో గల సిపిఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్ లో జరిగిన పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు ఇవ్వడం చేతకాని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం,ఉద్యోగ నియామక దరఖాస్తులపైన జిఎస్టి వసూలు చేస్తున్నదని విమర్శించారు.గతంలో ప్రధాని నరేంద్ర మోడీ ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామని యవతకు ఆశ చూపి ఓట్లు దండు కొని మోసం చేశారని అన్నారు.ఏటా కోటి ఉద్యోగాలు కాదుగానీ ఉన్న ఉద్యోగులను తొలగించేలా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేశారని అన్నారు.కేవలం కార్పొరేట్ కంపెనీలకు పెద్ద పీట వేసి ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేశారని విమర్శించారు.ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి మేకల రవి అద్యక్షత వహించగా రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్,జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ కే బాష్ మియా,పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్,గన్నారపు రమేష్,బుస్సా రవీందర్, గుండె బద్రి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి కుర్చీలు పంపిణీ



కురవి డిసెంబర్ 24,మేజర్ న్యూస్ (సూర్య):కురవి మండల కేంద్రం లో గల అంగన్వాడీ కేంద్రం పిల్లలకు కుర్చీలు పంపిణీ చేశారు. కురవి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ యూట్యూబర్ గంగర బోయిన రఘు తన ఫాలోవర్ లక్ష్మణ్ కూతురు జేస్వీక జన్మదినం సందర్భంగా అంగన్వాడి సెంటర్లో ఓనమాలు నేర్చుకుంటున్న చిన్నపిల్లలకు కుర్చీలు పంపిణీ చేశారు జన్మదినం సందర్భంగా తమ పిల్లలకు కుర్చీలు అందించిన దాతలకు తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు అరుణ, బండారు ఉమామహేశ్వరి,భద్రకాళి, బండారి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులను మీ ప్రభుత్వం ఎందుకు రెగ్యులర్ చేయలేదు

## దశాబ్ద కాలంలో ఎంజిఎంహెచ్ లో వైద్యుల భర్తీలో బీఆర్ఎస్ విఫలం

## హరీష్ రావు పైపై మెరుగుల మాటలు మానాలి

## వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల నిరసన దీక్ష కార్యక్రమానికి వచ్చిన హరీష్ రావు మెరుగుల మాటలు తగ్గించాలన్నారు. మద్దతు తెలపడం కాదు తెలంగాణ రాష్ట్ర ప్రజలను దశాబ్ద కాలంగా పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కాంట్రాక్టు ఉద్యోగులను ఎందుకు రెగ్యులరైజ్ చేయలేదని ప్రశ్నించారు. స్వామి కార్యం సకార్యం చేసుకునే హరీష్ రావు శుభకార్య నిమిత్తం జిల్లాకు వచ్చి మీడియా అటెన్షన్ తీసుకోవడానికి ప్రయత్నం చేశారు.ఐకానిక్ ల ఉన్న జిల్లా ఖారాగారాన్ని కులగొట్టింది మీరు కదా అని ప్రశ్నించారు.ప్రగతి భవన్,రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారు మరి వరంగల్ దవఖానా ఎందుకు పూర్తి చేయలేక పోయారో ప్రజలకు వివరించాలన్నారు.10 సంవత్సరల్లలో ఏం.జి.ఏం హాస్పిటల్ వైద్యుల కొరత ఉన్న ఎందుకు భర్తీ చేయలేదు.జిల్లాలో ఒక గుర్తింపుగా ఉన్న కారాగారం కూలగొట్టి కాలయాపన చేసి పబ్బం గడిపిన మీరు ఈ రోజు నిర్మాణాల గురించి మాట్లాడటం హాస్యాస్పదం.హాస్పిటల్ నిర్మాణం పేరుతో భూమి పేపర్ పెట్టి 1400 కోట్లు మహారాష్ట్ర బ్యాంకు లోన్ పొంది కమిషన్లు తీసుకున్నది మీరు కదా అని సూటిగా ప్రశ్నించారు.సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల నిరసనకు సంఘీభావం తెలిపేముందు మీ పదేళ్లలో వాళ్లను రెగ్యులర్ ఎందుకు చేయలేదు మీరు ముందు వాళ్లకు క్షమాపణలు చెప్పి సంఘీభావం తెలియజేయండి. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కటొక్కటిగా అమలు చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారు. రైతులకు రుణమాఫీ చేస్తే రైతు బంధు అని పక్కదారిలో రైతులను రెచ్చగొడుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ఓర్వలేక ప్రజలను,సమాజాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు తప్ప ప్రజలకు మేలు చేయడం లేదు.వరంగల్ నగరానికి నువ్వు వచ్చిన కారణం ఏంటో ప్రజలకు చెప్పాలి.కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ శుభకార్యం కోసం వచ్చి ప్రగల్భాలు పలికడం నీకే సొంతం అని అన్నారు.పది సంవత్సరాలలో మీరు తెలంగాణాను సర్వనాశనం చేసినారు ఇప్పటికి మీరు చేసిన అప్పులకు రాష్ట్ర ప్రజలు వడ్డీలు కడుతున్నారు. అండర్ డ్రైనేజి మాస్టర్ ప్లాన్ ఏది , ఔటర్ రింగ్ రోడ్ ఎక్కడకు పోయింది, కాళోజి కళాక్షేత్రం ఎందుకు కట్టలేకపోయారు, మీరు చేసిన అభివృద్ధి ఏది అని ప్రశ్నించారు. మీకు మీ ప్రభుత్వం చేసిన పనులకు ప్రజలు బుద్ధి చెప్పిన ఇంకా మీకు మారరా అని అడిగారు.రెచ్చగొట్టే మాటలు మాట్లడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారు మీ దొంగ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు.

# పైడిపల్లి గుడెవాసులకు ఇండ్ల పట్టాలివ్వాలి





## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్

## వరంగల్ కలెక్టరేట్ ఎదుట సిపిఐ ఆద్వర్యంలో ధర్నా

వరంగల్ ప్రతినిధి డిసెంబర్24 మేజర్ న్యూస్ (సూర్య)పైడిపల్లి ఎస్సారెస్పీ ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలేసుకుని జీవనం సాగిస్తున్న పేదలందరికీ పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టి ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్,వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే బాష్ మియా డిమాండ్ చేశారు.మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా సిపిఐ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు.అనంతరం వారు కలెక్టర్ సత్యశారద కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైడిపెల్లి గుడిసెవాసులందరికి పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు ఇవ్వాలని, జి.ఓ.నెం.58 ప్రకారం క్రమబద్ధీకరించాలని అన్నారు.పైడిపెల్లి శివారు సర్వే నెం.1161,355,356, 357,298,300,777లో గల ప్రభుత్వ భూమిలో గత మూడు సంవత్సరాల క్రితం సిపిఐ పార్టీ రాష్ట్ర పిలుపులో భాగంగా భూపోరాటం చేయడం జరిగిందని, నిరు పేదలైన ప్రజలుయస్.సి,యస్.టి,బి.సి, మైనార్టీల కులాలకు చెందినవారు ఇల్లు కిరాయి కట్టలేని పరిస్థితిలో సి.పి.ఐ. ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొని నివాసం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.గత సంవత్సరం నుండి రైతులు హైకోర్టులో కేసులు వేయడం ద్వారా పోలీసు యంత్రాంగం పలుసార్లు గుడిసెలను తీసివేయడం జరిగిందని, పేద ప్రజలు కష్ట నష్టాలను ఓర్చుకొని ఇండ్లు నిర్మాణం చేసుకోవడం జరిగిందని అన్నారు.ఇండ్లు కూల్చివేయడం ద్వారా రోడ్డున పడ్డారని,కావున ప్రభుత్వం సుమారు 600 మంది పేదప్రజలను ఆదుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని నిరు పేదలకుర ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పారని, నష్టపోయిన పేద ప్రజలకు ఇండ్ల స్థలాలలోపాటు పట్టాలు ఇప్పించి పక్కా గృహాలు కట్టించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో వరంగల్ మండల కార్యదర్శి బుస్సా రవీందర్,గన్నారపు రమేష్, గుండె బద్రి,జన్ను రవి, రమేష్, అక్బర్,రాజు,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

## బిఎన్అర్ కేఎస్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్



వరంగల్ ప్రతినిధి డిసెంబర్24 మేజర్ న్యూస్ (సూర్య)కిస్మస్ పండుగ పురస్కరించుకుని వరంగల్ జిల్లా ప్రజలకు బిఎన్అర్ కేఎస్ కార్మిక సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్ క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.త్యాగం,ప్రేమ, కరుణ గొప్పతనాన్ని ఏసుక్రీస్తు తన బోధనలు ద్వారా విశ్వ మానవాళికి తెలియచే సారన్నారు. యేసు క్రీస్తు జన్మించిన శుభ సందర్భంగా అందరికీ శాంతి చేకూరాలని వారు ఆకాంక్షించారు.క్రిస్మస్ వేడుక ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని,ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని కోరారు.అన్ని రంగాల్లో జిల్లా కార్మికులు మంరిత రాణించాలని కోరారు.

# విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా అన్ని రకాల నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటాం



## -మహబూబాబాద్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జె.నరేష్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24,మేజర్ న్యూస్ (సూర్య ): రాబోవు వేసవి కాలానికి విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా అన్ని రకాల నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని మహబూబాబాద్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జె.నరేష్ తెలిపారు. గత వేసవి కాలం డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని, పెరగబోయే డిమాండ్ అంచనా మేరకు ప్రణాళిక బద్ధంగా అంచనాలు సిద్ధం చేసి సమయాను గుణంగా తగిన మంజూరును తీసుకుని, కొత్తగా 3 పవర్ ట్రాన్స్ఫార్మర్ల(పి టి ఆర్ ) ఏర్పాటుకు మరియు 33/11 సబ్ స్టేషన్ లలోని 2 పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడానికి చర్యలు చేపడుతున్నామన్నారు.గడచిన సంవత్సర కాలంగా గరిష్ట డిమాండ్ ఉన్న సమయంలో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మల(డీటీ ఆర్ )పై లోడ్ భారం ఎంత ఉందో టాంగ్ టెస్టర్ రీడింగ్ తీసుకొని అందుకు అనుగుణంగా కొత్తగా 77 ట్రాన్స్ఫార్మర్లు అమర్చడం జరుగుతుందని , లోడ్ మేరకు 20 ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచుతున్నా మన్నారు.మెరుగైన , నాణ్యమైన, విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా అందించడానికి 33 కేవీ ఇంటర్ లింకింగ్ లైన్స్ వ్యవస్థను పటిష్టపరిస్తూ ప్రతి ఒక్క 33/11 కేవీ సబ్ స్టేషన్ కు అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా పునరుద్ధరించడానికి అవసరమైన పనులు పూర్తి చేస్తున్నామన్నారు.ఓవర్ లోడ్ ఉన్న 33 కెవి,11 కెవి ఫీడర్లను గుర్తించి అందుకు అనుగుణంగా లోడ్ రిలీఫ్ చేయడానికి లోడ్ బదలాయింపు చేస్తున్నామని తద్వారా లోడ్ భారం తగ్గి నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని వివరించారు.మున్సిపాలిటీ టౌన్ లలో విద్యుత్ అంతరాయాలు సంభవించినప్పుడు అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా అందించడానికి రింగ్ మెయిన్స్ వ్యవస్థను పటిష్ట పరుస్తూ, 11కేవీ ఫీడర్లకు అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఫీడర్ల ద్వారా విద్యుత్ వినియోగదారులకు అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా ఇచ్చే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు.నిర్దిష్టమైన కార్యాచరణ ద్వారా 33 కేవీ మరియు 11కేవీ ఫీడర్లలోని లోపాలను ముందస్తుగా గుర్తిస్తూ తగిన నిర్వహణ కార్యక్రమాలు చేపడుతూ అంతరాయాలు లేని విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇదే విధానాన్ని అనుసరిస్తూ ఎప్పటికప్పుడు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ల(డీటీర్ )నిర్వహణ కార్యక్రమాలు చేపట్టి విద్యుత్ అంతరాయాలను గణనీయంగా తగ్గించామని తెలియజేశారు. పైన తెలిపిన విధంగా 647 ట్రాన్స్ఫార్మల(డీటీర్ ) నిర్వహణను చేపట్టడం జరిగిందని వివరించారు.అలాగే డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మల సామర్థ్యాన్ని పెంచడం వలన చాల వరకు ఓవర్ లోడ్ వలన జరిగే విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గించగలి గామని అన్నారు.33/11కేవీ సబ్ స్టేషన్లలో ఒకే %ఎజదీ% పై గల 2 లేదా అంతకంటే ఎక్కువ సంఖ్యలో గల 11 కేవీ ఫీడర్లను ప్రత్యేక కార్యాచరణ ద్వారా బే ఎక్సటెన్షన్/ ప్రత్యేకమైన సర్క్యూట్ బ్రేకర్ (వీసీబీ ) ద్వారా వేరుచేయడం వలన మరింత మెరుగైన విద్యుత్ సరఫరా వినియోగదారులకు అందుతుందని తెలిపారు.గడచిన కాలానికి జరిగిన అంతరాయాలు(బ్రేక్ డౌన్ల) లను సాంకేతికంగా విశ్లేషించి, వాటి ఆధారంగా బ్రేక్ డౌన్ రెక్టిఫికేషన్ టీం లను నియమిస్తున్నామని వివరించారు.అత్యవసర సర్వీసులో భాగమైన ఆసుపత్రి , మెడికల్ కాలేజీలు ,పోలీస్ స్టేషన్లు లకు అత్యవసర పరిస్థితుల్లో, ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందించడానికి చర్యలు తీసుకుంటున్నా మన్నారు.పైన వివరించిన విధంగా వివిధ నిర్దిష్టమైన కార్యాచరణ ద్వారా, గత వేసవిలో ఎదుర్కున్న ఇబ్బందులను పరిగణాలకు తీసుకొని వచ్చే వేసవిలో వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన, విద్యుత్ సరఫరా అందించడానికి నిబద్దతతో,టి జి ఎన్ పి డి సి ఎల్ లోని ప్రతి ఒక్క ఉద్యోగి కంకణ బద్ధులై పని చేస్తున్నామని పేర్కొన్నారు.

## పార్లమెంట్ నియోజకవర్గ

## ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య:ప్రేమాభావం, సేవాతత్పరతను క్షమా గుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినమై క్రిస్మస్ పండుగను క్రైస్తవులు సంతోషంగా జరుపుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా నియోజకవర్గ, దేశవ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులకు ఎంపీ డా.కడియం కావ్య శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అన్నారు. క్రిస్మస్ పండుగ వేళ అందరికీ శుభం కలగాలని ఏసు ప్రభును ప్రత్యేకంగా ప్రార్థించారు. క్రీస్తు దీవెనలు అందరికీ చేకురాలని, క్రైస్తవులు ఏసు ప్రభువు చూపిన మార్గంలో పయనిస్తూ, ప్రపంచ శాంతి కోసం ప్రార్థించటం గొప్ప విషయం అన్నారు. క్రిస్టియన్ సోదర, సోదరీమణులు ఆనందోత్సహాలతో క్రిస్మస్ ను జరుపుకోవాలని కోరారు.

## కళాకారుల సంఘాన్ని బలోపేతం చేసిన జిల్లా

## అధ్యక్షులు నాగేంద్ర చారి

## నాగేంద్ర చారిని సత్కరించిన సాంస్కృతిక శాఖ

## ప్రముఖులు



నెల్లికుదురుడిసెంబర్ 24 మేజర్ న్యూస్(సూర్య) మరుగున పడిన జానపద కళలను కళాకారుల సంఘాన్ని బలోపేతం చేసినందుకు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు అక్కెర నాగేంద్ర చారిని మంగళవారంమండలంలోని రావిరాల గ్రామానికి చెందిననాగేంద్ర చారిని హైదరాబాదులోని రవీంద్ర భారతి ప్రాంగణంలోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాష సంస్కృతికశాఖయువ కళావాహినిసారిపల్లి కొండలరావు సౌజన్యంతోరాష్ట్ర జానపద కళాకారుల సంఘంగౌరవాధ్యక్షులు,ముఖ్య అతిథులు కె.వి.రమణాచారిఆశిస్తులతో,సంగీత నాటకఅకాడమీచైర్మన్ డాక్టర్ అలేఖ్య, గద్దర్ కూతురుసంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ వెన్నెలక్క,చైర్మన్ దేవజ్ఞశర్మరాష్ట్ర జానపద కళాకారుల సంఘం అధ్యక్షులువంగ శ్రీనివాస్ గౌడ్,కార్యదర్శి లింగన్న సమక్షంలోనాగేంద్ర చారిని ఘనంగా సత్కరించారు.అనంతరం మరుగున పడిన జానపద కళలనుబలోపేతం చేసినందుకు అభినందించారు .కలలకుజీవంపోసి రవీంద్రభారతిలోప్రత్యేకంగా ప్రదర్శనలు ఇప్పించివారికి పారితోషకం ఇప్పించినందుకుఅభినందించారు.

# షాట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

### సంఘటన స్థలాన్ని పరిశీలించి

### వివరాలు సేకరించిన ఎమ్మార్వో

### కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సహాయం అందేలా చూస్తాం



వరంగల్ ప్రతినిధి డిసెంబర్24 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ చింతల్ బ్రిడ్జి ప్రాంతంలో అగ్నిప్రమాదం షాట్ సర్క్యూట్ తో ఓ ఇల్లు దగ్ధం అయినట్టు స్థానికులు తెలిపారు.చింతల్ బ్రిడ్జి ప్రాంతంలో నివాసం ఉంటున్న దస్తగిరి అనే వ్యక్తి యొక్క ఇల్లు మంగళవారం రోజు కరెంట్ షాక్ తో పూర్తిగా కాలిపోవడం తో ఇంట్లో ఉన్న సామాను అంత కోల్పోయారు.ఆ సమయంలో నీళ్లతో మంటలు ఆర్పడానికి ప్రయత్నించిన యజమాని దస్తగిరి కి తీవ్ర గాయాలు పాలయ్యారు.అగ్ని ప్రమాదంలో ఇంట్లోని సామాగ్రి,ఇల్లు దగ్ధం పూర్తిగా దగ్ధం అవడంతో మా కుటుంబం అంత రోడ్డున పడాల్సిన దుస్థితి వచ్చిందంటూ ఆవేదన వ్యక్తం చెందిన యజమాని దస్తగిరి ప్రభుత్వం ఆదుకోవాలంటూ వేడుకున్నాడు.జరిగిన సంఘటన తెలుసుకున్న వరంగల్ తాసిల్దార్ బండి నాగేశ్వరావు చింతల్ లోని కరెంట్ షాక్ తో దగ్ధమైన ఇంటిని సందర్శించి ఇంటి యజమానితో మాట్లాడి పూర్తి వివరాలు తీసుకున్నారు.ఈ విషయమై కలెక్టర్ కు రిపోర్ట్ ఇస్తామని నష్ట పోయిన వారికి ప్రభుత్వం నుండి సహాయం అందేలా చూస్తామని అన్నారు. ఎమ్మార్వో తో ఖిలా వరంగల్ ఆర్ ఐ,స్థానికులు తదితరులు ఉన్నారు.

# సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### ఈనెల 30 న బల్దియా కౌన్సిల్ సమావేశం



వరంగల్ ప్రతినిధి డిసెంబర్24 మేజర్ న్యూస్ (సూర్య)బల్దియా కు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బల్దియా కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో అన్ని విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈనెల 30న (సోమవారం)బల్దియా ప్రధాన కార్యాలయంలో కౌన్సిల్ (సర్వసభ్య) సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఇందుకోసం వివిధ విభాగాల ఉన్నతాధికారులు సమగ్ర సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని మేయర్ సూచించారు.ఈ సందర్భంగా మేయర్ నగరంలో మంచినీటి సరఫరా,లికేజీల అరికట్టుట, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో సిఎం హెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి,డి ఎఫ్ ఓ శంకర్ లింగం,హెచ్ ఓ రమేష్,ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్,ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్,ఈ ఈలు మహేందర్,శ్రీనివాస్, సంతోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన

### ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్..



కేసముద్రం,డిసెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ ప్రభుత్వము ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలోని స్త్రీ శక్తి భవనములో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ పాల్గొని క్రైస్తవులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఏసుప్రభు కరుణాకటాక్షములతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మనసారా కోరుకున్నారు. క్రైస్తవులు క్రీస్తు చూపించిన ప్రేమతో చేసే సేవలు, వైద్యసేవలు, విద్యా సేవలు మరువ లేనివని అన్నారు. నేను కూడా క్రిస్టియన్ స్కూల్ లోనే చదువుకున్నాని జ్ఞాపకం చేశారు. దేవుని దయతో ప్రజలందరి ఆశీస్సులతో సేవ చేసే భాగ్యం కల్పించిన మన నియోజకవర్గ ప్రజలందరూ చిరకాలం గుర్తుంచుకునేల శక్తివంచన లేకుండా సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి మండల ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.కేసముద్రంలో క్రైస్తవులకు ఉన్న సమస్యలను త్వరలోనే శాశ్వత పరిష్కారం చేస్తామని ఎమ్మెల్యే మురళి నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి , మహబూబా బాద్ రూరల్ సీఐ సర్వయ్య , మండల తహసీల్దార్ దామోదర్, కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్, డీసీసీ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, టౌన్ ప్రెసిడెంట్ రావుల మురళి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ బండారి వెంకన్న, బండారు దయాకర్, గణేష్ పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు, సి.సి.ఓ.సి. కమిటీ సెక్రటరీ బిషప్ పిల్లి కుమారస్వామి పాల్గొని క్రైస్తవులకు ప్రేమ విందు ఇచ్చి అధికారికంగా క్రిస్మస్ వేడుకలు జరిపిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. యేసుక్రీస్తు ఆశీస్సులు ఈ ప్రభుత్వానికి ఉంటాయ న్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ అప్పాల పేతురు , ఎలుక ప్రభు జీవన్, మునిగే జోసెఫ్ సురేష్, ధరావత్ లాల్ సింగ్ ,కాతా ఫిలిప్, కే.వి.రూబేన్ పాల్, బిర్రు జెకర్యా,వల్లందాస్ సుధాకర్,ఆర్.సామ్యూల్,ఇసంపల్లి పేతురు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ప్రేమ విందులో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం కొరకు దైవ సేవకులందరు ఆశీర్వాద ప్రార్థన చేసారు.

# మృతుల కుటుంబాలకు బియ్యం అందజేసిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి



కేసముద్రం ,డిసెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య):కల్వల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎదునూరి లక్ష్మీ, ఆరేపు సాయిలు కుటుంబాలకు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అందించిన బియ్యాన్ని స్థానిక నాయకులు 50 కిలోల చొప్పున మంగళవారం మృతుల కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గంట అశోక్ రెడ్డి, నాయకులు ఓరుగంటి శ్రీనివాస్,బొడ్డు బిక్షం, జల్లే లచ్చయ్య, వీరస్వామి, హరీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల కోసం సిద్ధమైన చర్చిలు









డోర్నకల్, డిసెంబర్ 24,మేజర్ న్యూస్( సూర్య ):ఆసియాలోనే రెండో అతిపెద్ద చర్చి డోర్నకల్ ఎపీపని కెథిడ్రల్ చర్చి క్రిస్మస్ వేడుకలకు సిద్ధమయింది. మిరిమిలుకొట్టే విద్యుత్ దీపాల అలంకరణ తో రంగురంగుల కాంతులు వెదజల్లుతూ ఆకర్షనియంగా మారింది కరుణామయుడి నిలయంలో ప్రార్థన చేసేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రానున్నారు. ఈ ఏడాది క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు డోర్నకల్ సిఎస్ఐ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. తెల్లవారుజామున 4 గంటలకు మొదటి ప్రార్ధనతో చర్చిలో క్రిస్మస్ వేడుకలు ప్రారంభం కానున్నాయి.

# కేంద్ర మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలి



**అమిత్ షా తన మంత్రి పదవికి**

**వెంటనే రాజీనామా చేయాలి**

వేలేరు :డిసెంబర్ 24 సూర్య న్యూస్ పార్లమెంట్ లో కేంద్ర మంత్రి అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపు మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజి ఉప సర్పంచ్ సద్దాం ఉస్సేన్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం ద్వారా పార్లమెంటుకు ఎన్నికై నిండు పార్లమెంట్ సమావేశంలో కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్ గురించి అవహేళనగా మాట్లాడిన మాటలు చాలా బాధాకరమన్నారు.ఒక మంత్రిగా ఉండి బాధ్యతగా వ్యవహరించాల్సినటువంటి వ్యక్తి ఇటువంటి కించపరిచే మాటలు మాట్లాడడం సరికదాని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ తక్షణమే స్పందించి అమిత్ షా ను కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించి,కేంద్రమంత్రి అమిత్ షా తక్షణమే భారతదేశ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు జుర్రు సంపత్, మండల యూత్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, అక్కల శంకర్, కనుకం రాజయ్య. ఎస్ సీ సెల్ మండల అధ్యక్షుడు జోడుముంతల సంపత్, దండ చంద్ర రెడ్డి, అసెంబ్లీ యూత్ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, మాజీ సర్పంచ్ రాజమల్లయ్య, అమర్సింగ్, మాజీ వార్డు మెంబర్లు ఎర్రోళ్ల మల్లయ్య, జుర్రు మల్లేష్, గుండు శంకర్,గుండు సాంబరాజు, లింగయ్య, ప్రధాన కార్యదర్శి జెట్టి అరవింద్,గొల్లకృష్ణ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కనుపర్తి సంపత్, శ్రీపతి రమేష్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా డీలర్స్ ఉండాలి





**నాణ్యమైన మందులను అందించాలి**

**ఘనంగా బేయర్ డీలర్స్ మీట్ సమావేశం**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగుర్ల**



పరకాల రూరల్ డిసెంబరు 24 మేజర్ న్యూస్:అన్నదాతలకు అండగా డీలర్స్ ఉండాలని తెలంగాణ రాష్ట్ర రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు.నవత ఆగ్రో కెమికల్స్ ఆధ్వర్యంలో వరంగల్ శివనగర్ లోని వరంగల్ పెస్టిసైడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో బేయర్ డీలర్స్ మీట్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కంపెనీనుండి భారీ లాభాలు ఆశించకుండా రైతులకు న్యాయం చేసే విధంగా రైతుల పక్షపాతిగా డీలర్స్ ఉండాలని అన్నారు.వరిలో కలుపు మందు కౌన్సిల్ యాక్టివ్ మరియు మోగి పురుగు నివారణకు వయాగో ని వాడటం వలన వరి రైతులు ఎలా అధిక దిగుబడులు మరియు లాభాలు పొందవచ్చో వివరించారు.రైతులు ఎక్కువగా నమ్మేది డీలర్స్ నే అని,అటువంటి డీలర్స్ రైతులకు ఎప్పుడూ మేలు చేయాలని అన్నారు.చట్టానికి లోబడి న్యాయపరంగా మాత్రమే విత్తనాలు,పెస్టిసైడ్స్ మరియు పురుగుమందులను విక్రయించాలని అన్నారు. నకిలీ మందులు,విత్తనాలను విక్రయించవద్దని అన్నారు.కంపెనీ తరఫున మీకు అండగా మేమున్నామని భరోసానిచ్చారు.నకిలీ కంపెనీల నుండి అరికట్టడానికి లీగల్ సెల్ కూడా పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నవత ఆగ్రో కెమికల్స్ భాగస్వాములు నరేంద్ర కుమార్, రంజిత్, బేయర్ కంపెనీ కమర్షియల్ మేనేజర్ అశోక్ రెడ్డి, క్యాంపెయిన్ మేనేజర్ నారాయణ రెడ్డి,వరంగల్ బిజినెస్ మేనేజర్ సతీష్,పరకాల బిజినెస్ మేనేజర్ శివేష్,వీరితో పాటు శ్రీనివాస్,అసోసియేషన్ నాయకులు సత్యనారాయణ రెడ్డి,రాజేందర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.